జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
గురువారం | 9 | జనవరి | 2025 | పేజీలు : 8

## రోడ్డు విస్తరణ పనులను త్వరగా ప్రారంభించాలి..

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



7 లో

# మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

**స్వయం సహాయక సంఘాల ద్వారా 1000 మెగావాట్ల ఉత్పత్తి**

**త్వరలో టెండర్లు ఖరారు చేస్తాం**

**స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ ల ఏర్పాటు ప్రగతిపై**

**జిల్లా కలెక్టర్లతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వీడియో కాన్ఫరెన్స్**

కరీంనగర్ బ్యూరో,జనవరి 8,
(ప్రజాజ్యోతి)

రాష్ట్రంలో మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యమని, ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజా ప్రభుత్వం విధానపరమైన నిర్ణయం తీసుకుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు.స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటుచేసి 1000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి ఇప్పటికే ఇంధన శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖ ల ఒప్పందం కుదిరిన నేపథ్యంలో జిల్లాల వారీగా ప్రగతిని బుధవారం ఉదయం ప్రజాభవన్ లో మంత్రులు సీతక్క మిగతా 2 లో..




## రైతాంగానికి సాగునీరు సక్రమంగా అందజేయాలి

**అధికారులు సాగునీటి విడుదలపై ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలి**

**ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే వడ్లూరి లక్ష్మణ్ కుమార్**



జగిత్యాల బ్యూరో జనవరి 08 ప్రజా జ్యోతి

రైతులకు సాగునీటి కొరత లేకుండా అధికారులు ప్రణాళికలు తయారు చేయాలని ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే వడ్లూరు లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారుజగిత్యాల జిల్లా నీటి పారుదల శాఖ అధికారులతో సమీక్ష సమావేశం లో ధర్మపురి శాసనసభ్యులు ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ తో కలిసి పాల్గొన్న జిల్లా కలెక్టర్ బి,సత్య ప్రసాద్బుధవారం రోజున కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హోల్ జిల్లా.సూపరిండెంటింగ్ ఇంజనీర్ ఎస్సారెస్పీ డిఇలు ఎలక్ట్రిసిటీ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. మిగతా 2 లో..

## మళ్లీ మాస్కు ధరించండి

# నిర్లక్ష్యం వద్దు!

2 లో

## తెలంగాణలో సేమ్ సీన్ రిపీట్ అవుతుందా?



# మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

కొండ సురేఖలతో కలిసి డిప్యూటీ సీఎం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మహిళలు ఆర్థిక సాధికారత సాధిస్తేనే వారి ఎదుగుదలకు అవకాశాలు ఏర్పడతాయని డిప్యూటీ సీఎం తెలిపారు. అందుకుగాను అంది వస్తున్న కొత్త విద్యుత్ పాలసీ, ఇంధన, గ్రామీణ అభివృద్ధి శాఖల మధ్య గత సంవత్సరం నవంబర్ 19న కుదిరిన ఒప్పందాన్ని జిల్లా కలెక్టర్లు ఉపయోగించుకుని ముందుకు వెళ్లాలని సూచించారు. ఐదు సంవత్సరాల కాలంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలని ఇందిరమ్మ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలో మహిళలకు పెద్ద ఎత్తున వడ్డీ లేని రుణాలు అందుబాటులోకి తెస్తున్నాం. పెద్ద మొత్తంలో డబ్బు మహిళా సంఘాల చేతులకి వస్తున్న క్రమంలో వారు వివిధ వ్యాపారాలు చేసుకునేలా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసి వసతులు కల్పించాలని ఆదేశించారు. మహిళా సంఘాలు సోలార్ పవర్ ప్లాంట్ ల ఏర్పాటుకు వారికి అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూమిని గుర్తించాలని కలెక్టర్లను ఆదేశించారు. మహిళా సంఘాలు ప్లాంట్ల ఏర్పాట్లు లో ఆర్థిక సహాయం కోసం బ్యాంకు అధికారులతో సమన్వయం చేయాలని సూచించారు. మహిళా సంఘాల భూముల్లో ప్లాంట్ లో ఏర్పాటుకు విద్యుత్ శాఖ రెడ్కో ద్వారా టెండర్లు ఆహ్వానించిందని, త్వరలో టెండర్లు ఓపెన్ చేసి వాటిని ఖరారు చేస్తారని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ నేపథ్యంలో సంఘాలను గుర్తించి నిర్ధారించడం, భూ సేకరణ, బ్యాంకుల నుంచి ఆర్థిక సాయం వంటి పనులను గ్రామీణ అభివృద్ధి శాఖ, జిల్లా కలెక్టర్లు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఒక మెగావాటు ఉత్పత్తికి నాలుగు ఎకరాలు అవసరం ఉంటుంది. ప్రతి జిల్లాలో 150 ఎకరాలకు తగ్గకుండా రాష్ట్రవ్యాప్తంగా సుమారు నాలుగువేల ఎకరాలు సేకరించాల్సి ఉంటుందని కలెక్టర్లకు తెలిపారు. దేవాదాయ, ఇరిగేషన్ శాఖల పరిధిలోని భూములను గుర్తించాలని.. కేంద్ర అటవీ హక్కుల చట్టం ప్రకారం గిరిజనులు భూమి అభివృద్ధి చేసుకునే అవకాశం ఏర్పడిందని తెలిపారు.

అటవీ ప్రాంతాల్లో భూములపై హక్కులు ఏర్పడినప్పటికీ స్తంభాలు వేసి విద్యుత్ లైన్ ల ద్వారా విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేసే క్రమంలో అటవీ శాఖ అధికారులతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆయా భూముల్లో సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తే ఎవరికి ఇబ్బంది ఉండదని డిప్యూటీ సీఎం సూచించారు. సోలార్ విద్యుత్తు అందుబాటులోకి వస్తే అటవీ ప్రాంతాల్లోని రైతులు డ్రిప్ ఇరిగేషన్ ద్వారా పెద్ద ఎత్తున పంటలు సాగు చేసుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు.

ఈ దిశగా కలెక్టర్లు పనిచేస్తే గిరిజనులు ఆత్మగౌరవంతో బతికే అవకాశం స్పష్టంగా ఉందని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో స్మాల్, మైక్రో పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు నాలుగు నుంచి ఐదు ఎకరాలు భూమి అవసరం అవుతుంది. చిన్నపాటి ఇండస్ట్రియల్ ఏరియాల ఏర్పాటుకు అధికారులు భూములు సేకరించాలని ఆదేశించారు. దీని ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలు వ్యాపారం చేసుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు.

అటవీ హక్కుల ద్వారా లభించిన భూముల్లో అవకాడో వంటి పంటలు సాగు చేస్తే అటవీ సంపద పెరగడంతో పాటు గిరిజనులు ఆర్థికంగా బలోపేతం అవుతారని తెలిపారు. రాష్ట్రంలో 6.67 లక్షల ఎకరాలను ఇప్పటివరకు ప్రభుత్వం గిరిజనులకు పంపిణీ చేయగా ఆ భూముల్లో లాభసాటి పంటల సాగు జరగడంలేదని డిప్యూటీ సీఎం తెలిపారు. ఇకనుంచి ఆ భూముల్లో ఉపాధి హామీ, గిరిజన శాఖ, స్వయం సహాయక సంఘాల ద్వారా వచ్చే పథకాలు అన్నిటిని సమన్వయం చేసుకొని ఆర్థికంగా ప్రయోజనం కలిగించే పంటల సాగును ప్రోత్సహించడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని గిరిజన శాఖ అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు. గిరిజనులకు ఆదాయం తక్కువగా ఉంటుంది. భూమి లభ్యత ఎక్కువగా ఉంటుంది ఈ నేపథ్యంలో అచ్చంపేట నుంచి ఆదిలాబాద్ వరకు గోదావరి పరివాహక ప్రాంతంలో భూములపై అధికారులు దృష్టిపెడితే గిరిజనులకు ప్రయోజనం జరుగుతుందని మంత్రి సీతక్క తెలిపారు. హైదరాబాద్ వంటి మహానగరాల్లో భారీ భవంతుల పైన సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేయాలని డిప్యూటీ సీఎం అధికారులను ఆదేశించారు. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల పరిధిలో గుట్టల తో విస్తరించిన భూములు అత్యధికంగా ఉన్నాయి వీటి పైన సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటు చేసే ఆలోచన చేయాలని ఇంధన శాఖ అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు. వీటి ఏర్పాటు ద్వారా ప్రభుత్వ భూముల పరిరక్షణకు అవకాశం ఉంటుందని వివరించారు. ప్రధానమంత్రి పిఎం కుసుం పథకంలో భాగంగా రైతులు రెండు మెగావాట్ల వరకు సోలార్ పవర్ ఉత్పత్తి చేసుకునే అవకాశం ఏర్పడింది, ఈ దిశగా రైతులను చైతన్యం చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. %ఐస్త్ర తీవసఎశీ% పోర్టల్ ద్వారా రైతులు సోలార్ పవర్ ఉత్పత్తికి దరఖాస్తులు చేసుకోవాల్సి ఉందని దీని ద్వారా తక్కువ ధరకు విద్యుత్తు అందుబాటులోకి రావడం మే కాకుండా కాలుష్య రహిత విద్యుత్ ఉత్పత్తికి అవకాశం ఏర్పడుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు. సమావేశంలో ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ లోకేష్, సర్ఫ్ సీఈవో దివ్య దేవరాజన్, ట్రాన్స్కో సీఎం డి కృష్ణ భాస్కర్, జిల్లా కలెక్టర్లు పాల్గొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో సోలార్ పవర్ ప్లాంట్లు ఏర్పాటు చేసుకునేందుకుగాను జిల్లాలో 20 ఎకరాలను గుర్తించినట్టు తెలిపారు. చిగురుమామిడి మండలంలోని ఉల్లంపల్లి చిగురుమామిడి, కొండాపూర్, సైదాపూర్ మండలంలోని వెన్నంపల్లిలో సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు భూమిని గుర్తించినట్లు తెలిపారు. ఇదేవిధంగా అన్ని మండలాల్లోనూ స్వయం సహాయక బృందాలు ప్లాంట్ ఏర్పాటు చేసుకునేందుకు ప్రభుత్వ భూమిని గుర్తిస్తామని తెలిపారు. కరీంనగర్ నుండి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, డిఆర్డిఓ శ్రీధర్, డీఎఫ్ఓ బాలమణి, డిఆర్ఓ పవన్ కుమార్ తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.

# మళ్లీ మాస్కు ధరించండి నిర్లక్ష్యం వద్దు!

ధర్మపురి (జనవరి 08)ప్రజా జ్యోతి : హెచ్ఎంపీవీ వైరస్ కలకలం సృష్టిస్తున్న నేపథ్యంలో హైదరాబాద్ పరిధిలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర ప్రజలకు కీలక విజ్ఞప్తి చేసింది. నమస్కారం ముద్దు %-% హ్యాండ్ షేక్ వద్దు' అనే నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని నిర్ణయిం చింది. షేక్ హ్యాండ్స్ కారణంగా వైరస్ ఒకరి నుంచి మరొకరికి వ్యాప్తి చెందే అవకాశం ఉందని తెలిపింది. సీజనల్ వ్యాధులు తరుచుగా పిల్లలు, వృద్ధుల్లో అధికంగా వచ్చే అవకాశం ఉందని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ ప్రభు కుమార్ తెలిపారు. హెచ్ఎంపీవీ వైరస్ వ్యాప్తి చెందితే శ్వాస సంబంధిత సమస్యలు తలెత్తే అవ కాశం ఉందన్నారు. కాబట్టి వీలైనంత వరకు ఈ వైరస్ నివారణకు తగు చర్యలు తీసుకోవాలన్నారు. వైరస్ సోకిన వారికి షేక్హ్యాండ్ ఇచ్చినా, తాకినా వైరస్ సోకవచ్చు. దగ్గు, తుమ్ముల నుంచి వచ్చే తుప్పిర్లు ద్వారా కూడా వైరస్ వ్యాపిస్తుందని తెలిపారు. ఈ వైరస్ వ్యాప్తి నేపథ్యంలో చల్లని గాలులకు దూరంగా ఉండడంతో పాటు దూర ప్రయాణాలను వాయిదా వేసుకుంటే మంచిదని చెప్పారు.

మీరు పాటించవలసిన జాగ్రత్తలు

ప్రతి ఒక్కరూ విధిగా మాస్కు ధరించాలి. తరుచుగా సబ్బు లేదా శానిటైజర్తో చేతులు శుభ్రంగా కడుక్కోవాలి. జన సమూహాలకు దూరంగా ఉండాలి. భౌతిక దూరం తప్పనిసరిగా పాటించాలి. రోగ నిరోధక శక్తిని పెంపొందించే ఆహారం తీసుకోవాలి. వీలైనంత వరకు ఇంట్లో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలి. జలుబు, దగ్గు విపరీతంగా ఉంటే తప్పనిసరిగా డాక్టర్ను సంప్రదించాలి.

## రైతాంగానికి సాగునీరు సక్రమంగా

# అందజేయాలి

లిఅనంతరం ప్రభుత్వ విప్ ఆడ్లూరి లక్ష్మణ్ జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ప్రాజెక్టుల నుంచి సాగునీటి విడుదల, నీటి నిల్వలు, పంటకాల అవసరాలు తదితర అంశాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకొని తగు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూజిల్లాలోని రైతులు సాగు నీటి కొరతతో ఇబ్బంది పడకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని, జిల్లాలో ప్రతి రైతుకు సాగు నీరు అందించేందుకు ప్రభుత్వం పూర్తి స్థాయిలో కృషి చేస్తోందని, ప్రాజెక్టుల నుంచి నీటి విడుదలను వేగవంతం చేసి రైతుల అవసరాలు తీర్చాలని, అధికారులు నీటి వినియోగాన్ని సమర్థవంతంగా ప్లాన్ చేయాలని, వారబంధి ద్వారా జోన్ 1, జోన్ 2 లకు ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుగుణంగా విడుదల చేయవలసిన నీటినీ విడుదల చేయాలని, మన ప్రాంతం జోన్ 1 కిందకు రావడం జరుగుతుందని, కొన్ని చోట్ల మోటార్లు పెట్టడం, ఇతరత్రా కారణాలు వలన నీరు అందాల్సినంతక అందడం లేదని, వారబంధీ రోజులను కూడా పెంచాలని కూడా సూచించడం జరిగిందనీ, జంగనాల ప్రాజెక్ట్ గురించి కూడా అధికారులతో చర్చించడం జరిగిందనీ, గత ప్రభుత్వ పాలకులు వెల్గటూర్ వద్ద లిఫ్ట్ ఏర్పాటు చేసి దికొండ వద్ద రిజర్వాయర్ ఏర్పాటు చేయడం జరిగిందని, అదే రంగధాముని పల్లె వద్ద రిజర్వాయర్ ఏర్పాటు చేసి ఉంటే రైతులకు మేలు జరిగేదని, ధర్మపురి నియోజకవర్గంలో ఉన్న గత ప్రభుత్వ ప్రజాప్రతినిధులు రైతులకు ఎక్కడనుండి నీరు అందించాలి, ఎక్కడి నుండి అందిస్తే మేలు జరుగుతుందో అనే విషయాన్ని ఆలోచించలేదని, ప్రస్తుతం రైతాంగానికి ఎటువంటి నష్టం వాటిల్లకుండా జోన్ 2 ద్వారా నీటిని అందించే ప్రయత్నం చేయడం జరుగుతుందని, గోదావరి నది లిఫ్టుల పై ఆధారపడి సాగు చేసుకునే రైతాంగాన్ని కూడా ఆదుకునే విధంగా గోదావరిలో ఒక టిఎంసి నీటినీ విడుదల చేయాలని ఇరిగేషన్ శాఖ మంత్రి, మరియు ముఖ్యమంత్రి దృష్టికి తెలిపారు. ఇట్టి సమావేశంలో రైతుల వారి సూచనలు తీసుకున్నారు. రైతుకు నష్టం వాటిల్లకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రైతులు ఎవ్వరూ అందోళన పడాల్సిన అవసరం లేదు, ఏ ఒక్క రైతుకు నష్టం వాటిల్లకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటాం అని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించేందుకు అవసరమేనా చర్యలు తీసుకోవాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో, ఎస్సీ, డి ఇ లు ఇంజనీరింగ్, అధికారులు, ఎలక్ట్రిసిటీ, శాఖ అధికారులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవు:

# సీఐ నిరంజన్ రెడ్డి

**మెట్ పల్లి, జనవరి 8, ప్రజా జ్యోతి :**

పట్టణంలోని ఇసుక అక్రమ రవాణా అరికట్టడానికి అధికార యంత్రాంగం నిఘ పెట్టింది. గత కొన్ని రోజుల నుండి మేడిపల్లి వైపు నుండి నిజామాబాద్ వైపు లారీలలో ఎలాంటి అనుమతి లేకుండా ఇసుకను రవాణా చేస్తున్నారని సమాచారంతో బుధవారం ఉదయం రెవెన్యూ శాఖ, పోలీస్ శాఖ కలిసి పట్టణ శివారులోని మారుతీ నగర్ వద్ద వాహనములు తనిఖీ చేయుచుండగా కోరుట్ల వైపు నుండి అనుమానాస్పదంగా లారీని తనిఖీ చేయగా అందులో ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా ఇసుక రవాణా చేస్తున్నామని దిలీప్ అనే డ్రైవర్ తెలిపినాడు. డ్రైవర్ దిలీప్ ఆర్మూర్ కు చెందిన పల్లెపు రాజన్న దగ్గర లారీ డ్రైవర్ గా చేస్తున్నానని తెలిపినాడు. యధావధిగా అధికార యంత్రాంగం దొంగతనంగా ఇసుకను లారీలో నింపుకొని వచ్చుచుండగా గమనించిన పోలీసులు లారీని ఇసుకతో పట్టుకొని రెవెన్యూ శాఖ సిబ్బంది పోలీస్ స్టేషన్ కు తీసుకొని వచ్చి ఫిర్యాదు చేయగా పట్టణ ఎస్సై పబ్బ కిరణ్ కుమార్ లారీ డ్రైవర్ పై, లారీ యజమాని రాజన్న పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నారు. ఇకనుండి ఎవరైనా అనుమతి లేకుండా ఇసుకను లారీలలో గాని ట్రాక్టర్లలో గాని నింపుగా వచ్చినచో వారిని పట్టుకొని కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించిన పోలీసులు.

# పుట్టినరోజు వేడుకల్లో మందు బాటిల్ తో దర్శనమిచ్చిన మున్సిపల్ కమిషనర్

- ఉన్నత స్థాయి అధికారి మందు బాటిల్ తో వేడుక
- సిబ్బందిని సైతం వేడుకకు తీసుకెళ్లిన మున్సిపల్ కమిషనర్
- పట్టణ ప్రజల్లో సార్వత్ర విమర్శలు







**కోరుట్ల జనవరి 08 ప్రజాజ్యోతి ప్రతినిధి**

ఉన్నత స్థాయిలో ఉద్యోగ బాధ్యతలు నిర్వహించాల్సిన ఓ అధికారి కిందిస్థాయి సిబ్బందితో కోరుట్ల పట్టణానికి చెందిన ఓ వ్యక్తి పుట్టినరోజు వేడుకలకు వెళ్లి చేసిన సరదాల వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. కాగా కోరుట్ల పట్టణానికి చెందిన ఓ వ్యక్తి పుట్టినరోజు వేడుకలను పురస్కరించుకొని సదురు వ్యక్తితో కేక్ కట్ చేయించి మద్యం బాటిళ్లు సైతం సంబరాలు జరుపుకున్న మున్సిపల్ కమిషనర్ తిరుపతి పై సార్వత్ర విమర్శలు వెల్లువెత్తాయి. మున్సిపల్ కమిషనర్ గా ఉండి ఉన్నత స్థాయి ఉద్యోగంలో ఉండాల్సిన ఓ ప్రభుత్వ ఉద్యోగి ఇలాంటి విషయంలో పట్టణానికి చెందిన ఓ వ్యక్తి పుట్టినరోజు వేడుకలను మద్యం బాటిల్లతో జల్సాలు చేసిన వీడియోలు చరవానిలో వైరల్ అయ్యాయి. ఈ విషయాలు ఉన్నతాధికారులకి తెలిసిందో లేదో అనే విధంగా కోరుట్ల పట్టణ ప్రజల్లో ఓ ప్రశ్నగా మారింది. జిల్లాస్థాయి అధికారులకు తెలిసిన కూడా సదరు అధికారిపై చర్యలు తీసుకోవడంలేదా అనే ప్రశ్నలు సైతం వెల్లువెత్తుతున్నాయి. మద్యం బాటిల్లతో పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న కోరుట్ల పట్టణ మున్సిపల్ కమిషనర్ తిరుపతి పై ఎలాంటి చర్యలు ఉంటాయో వేచి చూడాల్సిందే.

# కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ముట్టడికి బయలుదేరిన బిజెపి ఎస్టి మోర్చా నేతలు

### అడ్డుకున్న పోలీసులు ఎస్టి మోర్చ నేతల అరెస్ట్
### కాంగ్రెస్ రౌడీయిజం చేస్తే మా తడాఖా చూపెడతాం
### ఎస్ టి మోర్చా నేతలు శ్రీకాంత్ నాయక్ , కట్ట రాజ్ కుమార్

**కరీంనగర్ బ్యూరో, జనవరి 8, (ప్రజాజ్యోతి)**

కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ముట్టడికి బయలుదేరిన బిజెపి ఎస్టీ మోర్చా నేతలను పోలీసులు అడ్డుకొని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తరలించారు. బిజెపి స్టేట్ ఆఫీసు పై కాంగ్రెస్ గుండాలు దాడిని ఖండిస్తూ బీజేపీ ఎస్టి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు డా కళ్యాణ్ నాయక్ పిలుపుమేరకు కరీంనగర్ ఎస్టి మోర్చ నేతలు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయాల ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా బిజెపి ఎస్టి మోర్చా రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్ నాయక్, జిల్లా అధ్యక్షులు కట్ట రాజ్ కుమార్ లు మాట్లాడుతూ బిజెపి రాష్ట్ర కార్యాలయం పై కాంగ్రెస్ గుండాలు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు . కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు రౌడీయిజం చేసి ఇలాంటి దాడులు చేస్తామంటే ఊరుకునేది లేదని, మా తడఖా కూడా చూపెడతామని హెచ్చరించారు. బిజెపి కార్యాలయంపై దాడి చేసిన కాంగ్రెస్ గుండాలపై కఠినమైన చర్యలు తీసుకోవాలని వారు ఈ సందర్భంగా డిమాండ్



చేశారు. ఇట్టి కార్యక్రమంలో మానకొండూరు మండల ఎస్టీ మోర్చ అధ్యక్షులు ఎస్. అనిల్, వెస్ట్ జోన్ అధ్యక్షులు ఇస్లావత్ రవి నాయక్, కె. అవినాష్, శ్రీనివాస్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ ను అభివృద్ధి చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

### పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన...ఎమ్మెల్యే గంగుల



**కరీంనగర్ బ్యూరో, జనవరి 8, (ప్రజాజ్యోతి)**

కరీంనగర్ ను అభివృద్ధి చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందనన్నారు. కరీంనగర్ శాసనసభ్యులు మాజీ మంత్రి గంగుల కమలాకర్.

గురువారం నగరంలోని 12వ డివిజన్ తో పాటు, 16వ డివిజన్లో పర్యటించారు.

మొదటగా 12వ డివిజన్లోని వెంకటేశ్వర కాలని కి సంబంధించిన కమాన్ ను ప్రారంభించారు. అనంతరం సాధారణ నిధులు 27 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు డ్రైనేజీ నిర్మాణానికి స్థానిక డివిజన్ కార్పొరేటర్ తోటరాములు తో కలిసి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా డివిజన్లోని అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి వచ్చిన ఎమ్మెల్యేకు డివిజన్ వాసులు ఘన స్వాగతం పలికారు. డప్పు చప్పుల మధ్య పూలు జల్లుతూ డివిజన్లోకి ఆహ్వానించారు. పుష్పగుచ్చాలు అందించి శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమానంతరం 16వ డివిజన్ చేరుకున్న ఎమ్మెల్యే స్థానిక డివిజన్లోని పద్మనగర్ జంక్షన్ వద్ద నూతనంగా చేపట్టనున్న ఐలాండ్ నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ. కరీంనగర్ ను అభివృద్ధి చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని,మా ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి కెసిఆర్ సీఎం అస్సూరెన్స్ నిధులకింద ప్రతి సంవత్సరం 100 కోట్ల రూపాయల చొప్పున సుమారు 350 కోట్లు నిధులను విడుదలచేసి. కరీంనగర్ ను అభివృద్ధి చేశారన్నారు.

అదేవిధంగా స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్, స్మార్ట్ సిటీ నిధులతో కరీంనగర్ ను అభివృద్ధి చేశామన్నారు కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే సీఎం అస్యూరెన్స్ నిధులను బంధు చేసిందని తద్వార కరీంనగర్లో అభివృద్ధి కుంటుపడిందని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం అస్యురెన్స్ నిధులను విడుదల చేసి మధ్యలో ఆగిన పనులను పూర్తిచేయాలని ప్రభుత్వానికి సూచించారు. మా ప్రభుత్వ హయాంలో కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వర స్వామి వారి ఆలయ నిర్మాణానికి పది ఎకరాల స్థలం కేటాయించామని. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుని



టీటీడీ చైర్మెన్ కూడా కలిసి ఆలయ నిర్మాణం కోసం సహకరించాల్సిందిగా వారిని కోరమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైన స్పందించి ఆలయ నిర్మాణాన్ని చేపట్టాలన్నారు.

అదేవిధంగా కరీంనగర్లో 2016 వ సంవత్సరం నుండి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను నిర్వహిస్తున్నామని, అయితే గతి ఏడాది కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మేము చేసే బ్రహ్మోత్సవాలకు అడ్డుపడి బ్రహ్మోత్సవాలు నిర్వహించారని,ఏ విధంగా బ్రహ్మోత్సవాలు చేశారో ప్రజలకు తెలుసన్నారు.

ఈ ఏడు కూడా ఫిబ్రవరి మాసంలో బ్రహ్మోత్సవాలు నిర్వహించేది ఉన్నందున. ఇప్పటివరకు ఎలాంటి కార్యచరణ చేపట్టకపోవడం శోచనీయమన్నారు.

కరీంనగర్ ప్రజలపై రాజకీయ కక్ష సాధించకుండా అభివృద్ధి చేపట్టాలన్నారు. కరీంనగర్లో అభివృద్ధి కుంటుపడిందని, నగరంలో గతంలో కలోత్సవాలు,సినిమా విజయోస్తవాలు చేపట్టామని, వాటిని కూడ బంధు చేసిందని ఆవేదన వ్యక్తం చేసారు. అదేవిధంగా కేటీఆర్ పై నమోదు చేసిన కేసు విషయంపై ఎమ్మెల్యే స్పందించారు. కేవలం రాజకీయంగా కక్ష సాధింపు కోసం మాత్రమే కాంగ్రెస్ ప్రభుత్వం కేటీఆర్ పై కేసు నమోదు చేసిందని. అధికారం ఉన్నదని అంగబలంతో బిఆర్ఎస్ పార్టీ నాయకులపై కేసులు నమోదు చేస్తున్నారని, ప్రభుత్వం మాపై ఎన్ని కేసులు పెట్టిన భయపడే ప్రసక్తి లేదన్నారు. న్యాయస్థానాలపై మాకు అపారమైన నమ్మకం ఉందని, ఈ ఫార్ములా కేసులో కేటీఆర్ కడిగిన ముత్యం లాగా బయటకు వస్తారన్నారు.

ఈ ఫార్ములా రేస్ ద్వారా తెలంగాణ బ్రాండ్ ఇమేజ్ ని పెంచే విధంగా కేటీఆర్ కృషి చేశారన్నారు. ప్రభుత్వం ఎన్ని కేసులు పెట్టిన ప్రజల కోసం కొట్లాడడానికైనా,జైల్లోకి వెళ్లడానికైనా సిద్ధమేనని అన్నారు. బిజెపి, కాంగ్రెస్ పార్టీలు రెండు కలిసి బిఆర్ఎస్ పార్టీని నిర్వీర్యం చేసేందుకు కుట్ర పన్నుతున్నాయని ఆరోపించారు. ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే గంగుల తో పాటు నగర మేయర్ సునీల్ రావు, నగర బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు చల్ల హరిశంకర్, కార్పొరేటర్లు, తోట రాములు, బోనాల శ్రీకాంత్, నాంపల్లి శ్రీనివాస్, దిండిగాల మహేష్, కొత్తపల్లి మాజీ వైస్ ఎంపీపీ తిరుపతి నాయక్, పలువురు బి ఆర్ ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పతకాలు సాధించిన చొప్పదండి విద్యార్థులు

**చొప్పదండి ,జనవరి 8 ( ప్రజాజ్యోతి):**

రాష్ట్రస్థాయి ఎస్ జి ఎఫ్ నెట్ బాల్ పోటీలలో చొప్పదండి జెడ్ పి హెచ్ ఎస్ విద్యార్థులు పతకాలు సాధించారు.

గత నెల కరీంనగర్ లో జరిగిన ఎస్ జి ఎఫ్ రాష్ట్రస్థాయి నెట్ బాల్ (అండర్ 14 ఇయర్స్) పోటీలలో ఉమ్మడి కరీంనగర్ బాలుర జట్టు ప్రథమ స్థానం బంగారు పతకం సాధించింది. ఉమ్మడి కరీంనగర్ జిల్లా బాలికల జట్టు ద్వితీయ స్థానం సాధించి వెండి పతకం పొందింది. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల( బాలురు )విద్యార్థులు ఎం. భీమేష్ ,సిహెచ్ కృష్ణ ,టీ తరుణ్ కుమార్ ఉమ్మడి జిల్లా బాలుర జట్టు కు ప్రాతినిధ్యం వహించగా, ఉమ్మడి జిల్లా బాలికల జట్టుకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలురు) విద్యార్థినిలు పి. మమత ,సిహెచ్. ఐశ్వర్య ప్రాతినిధ్యం వహించి వెండి పతకా లు సాధించారని పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ కొమురోజు కృష్ణ తెలిపారు. నెట్ బాల్ జాతీయస్థాయి పోటీలకు సిహెచ్ భీమేష్ ( ఏడవ తరగతి )ఎంపికయ్యాడు. రాష్ట్రస్థాయి పోటీలో బంగారు పతకాలు, వెండి పతకాలు సాధించిన విద్యార్థులను , వీరి కి శిక్షణ ఇచ్చిన పాఠశాల వ్యాయామ విద్య ఉపాధ్యాయుడు కే. కృష్ణను పాఠశాల ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ రాష్ట్రస్థాయి నెట్బాల్ పోటీలలో పతకాలు సాధించిన విద్యార్థులు జాతీయస్థాయి పోటీలలో కూడా రాణించాలని ఆకాంక్షించారు. పాఠశాల ఉపాధ్యాయులు ,విద్యార్థులు క్రీడాకారులను అభినందించారు



# రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలి

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి
### స్వయంగా రక్తదానం చేసిన కలెక్టర్



**కరీంనగర్ బ్యూరో, జనవరి 8, (ప్రజాజ్యోతి)**




రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారికి ప్రాణదాతలుగా నిలవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాల్లో భాగంగా కరీంనగర్ బస్ స్టేషన్ లో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ సెంటర్ ఆధ్వర్యంలో బుధవారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి రక్తదానం చేశారు. రక్తదానం చేసిన పలువురు డ్రైవర్లు, కండక్టర్లు, ఆర్టీసీ సిబ్బందిని అభినందించారు. సరైన సమయంలో రక్తం లభించక మరణాలు సంభవించే అవకాశం ఉందని, ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, ఆర్టీసీ రీజినల్ మేనేజర్ రాజు, డిప్యూటీ రీజినల్ మేనేజర్ భూపతి రెడ్డి, డిపో మేనేజర్లు విజయ మాధురి, మల్లయ్య, ఏవో మనోహర్ రెడ్డి, పిఓ చంద్రయ్య, రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ కేశవరెడ్డి పాల్గొన్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు,మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి.

**చిగురుమామిడి జనవరి 08 (ప్రజా జ్యోతి)**

కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం రేకొండ గ్రామానికి చెందిన గంద్రత్ భీమయ్య వ్యవసాయ పనుల నిమిత్తం ట్రాక్టర్ నడుపుతుండగా గుంతలో పడి మృతి చెందడం అత్యంత బాధాకరమని ఆయన మరణం వారి కుటుంబానికి, సీపీఐ పార్టీకి తీరనిలోటని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి అన్నారు. భీమయ్య మృతదేహం కరీంనగర్ లోని ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిమిత్తం ఉంచగా బుధవారం చాడ వెంకటరెడ్డి వారి కుటుంబాన్ని ఓదార్చి భీమయ్య మృతదేహంపై పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడుతూ భీమయ్య గత 30 సంవత్సరాలకు పైగా సీపీఐ ప్రాథమిక సభ్యులుగా గ్రామంలో పార్టీ బలోపేతం కోసం పనిచేశాడని,నమ్మిన సిద్ధాంతం కోసం,ప్రజల కోసం పార్టీ నిర్వహించే ప్రతి కార్యక్రమంలో చురుకుగా పాల్గొనే వాడని,నీతి, నిజాయితీగా ఉండి అందరికీ సహాయం చేసే గుణం కలిగినవాడని,తన సామాజిక వర్గ అభివృద్ధి కోసం కూడా అహర్నిశలు పరితపించేవాడని అలాంటి మంచి వ్యక్తి ట్రాక్టర్ ప్రమాదంలో మృతి చెందడం అత్యంత బాధాకరమని వారి మరణం పట్ల తీవ్ర సంతాపాన్ని తెలియజేస్తూ వారి కుటుంబానికి సానుభూతి ప్రకటిస్తూ పార్టీ వారికి అండగా ఉంటుందని వెంకటరెడ్డి తెలిపారు.

నివాళులర్పించిన వారిలో సింగిల్ విండో డైరెక్టర్ చాడ శ్రీధర్ రెడ్డి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొయ్యడ సృజన్ కుమార్, భోయిని అశోక్, జిల్లా కౌన్సిల్ సభ్యులు బూడిద సదాశివ,బామండ్లపెల్లి యుగేందర్,నాయకులు చాడ రవీందర్ రెడ్డి,చెంచల మురళి తదితరులు ఉన్నారు



# అంతరాలు లేని సమసమాజమే కమ్యూనిస్టు పార్టీ లక్ష్యం

## వందేళ్ళ చరిత్ర కలిగిన సీపీఐ బలోపేతం దిశగా పార్టీ శ్రేణులు ముందుకు కదలాలి... సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి...




**చిగురుమామిడి జనవరి 08(ప్రజా జ్యోతి)**

మార్క్సిజం సిద్ధాంత పునాదులపై వర్గ దోపిడీకి వ్యతిరేకంగా అంతరాలు లేని సమసమాజమే కమ్యూనిస్టు పార్టీ లక్ష్యమని,వందేళ్ల చరిత్ర కలిగిన పార్టీ సీపీఐని మరింత బలోపేతం చేయడానికి పార్టీ శ్రేణులు ముందుకు కదలాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ శాసనసభ్యులు చాడ వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం చిగురుమామిడి మండలం కేంద్రంలోని మండల పార్టీ కార్యాలయం ముస్కు రాజిరెడ్డి స్మారక భవన్ లో సీపీఐ గ్రామ శాఖ కార్యదర్శుల మరియు ముఖ్యుల సమావేశం మాజీ మండల కార్యదర్శి ఎలగందుల రాజయ్య అధ్యక్షతన జరిగినది. సమావేశమునకు ముఖ్య అతిథిగా హాజరైన చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26న కాన్పూర్ లో ఆవిర్భవించిన సీపీఐ పార్టీ వందేళ్ల ఉద్యమ చరిత్రలో ఎన్నో విజయాలు సాధించడం జరిగిందని,నిరంతరం వర్గ దోపిడీకి వ్యతిరేకంగా,పెట్టుబడిదారుల ఆగడాలను ఎదిరిస్తూ శ్రమ దోపిడీని ప్రశ్నిస్తూ కార్మిక ,కర్షక,ప్రజా ప్రయోజనాల కోసం పోరాటాలు నిర్వహిస్తున్నది సీపీఐ అని అన్నారు.

సిపిఐ ఆవిర్భవించిన సంవత్సరంలోనే ఈ దేశంలో ఆర్ఎస్ఎస్ ఆవిర్భవించిందని, ఏనాడు కూడా ఆర్ఎస్ఎస్ పేదల పక్షాన పోరాటాలు నిర్వహించలేదని, భూమికోసం భుక్తి కోసం దోపిడీదారుల నుండి విముక్తి కోసం ఆర్ఎస్ఎస్ ఏమాత్రం కూడా కృషి చేయలేదని, హిందుత్వ ఏజెండాతో మనువాద సిద్ధాంతానికి అనుకూలమంగా వ్యవహరిస్తూ ఉండేదని, ఆర్ఎస్ఎస్ కనుసన్నల్లో భారతీయ జనతా పార్టీ దేశంలో 11 ఏళ్ల నుండి పరిపాలన కొనసాగిస్తుందని నరేంద్ర మోడీ ప్రభుత్వం పదేళ్లకు ముందు అవినీతిరహిత పరిపాలన అందిస్తానని నల్ల డబ్బు వెనక్కు తీసుకువస్తానని అనేక వాగ్దానాలు చేసి విఫలమయ్యారని భారత దేశంలో అవినీతి జరుగుతుందని ఇతర దేశాల వారు పేర్కొంటున్నారంటే మోడీ పరిపాలన ఏ విధంగా ఉందో ప్రజలు అర్థం చేసుకోవాలని అన్నారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది గడిచిందని, ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నిలబెట్టుకోవాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం పై ఉన్నదని,
సమగ్ర భూ సర్వే చేయాలని,భూ భారతిని దుర్వినియోగం చేయవద్దని,
ఎలాంటి షరతులు లేకుండా అందరికీ ఋణ మాఫీ చేయాలని ప్రభుత్వానికి సూచించారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సిపిఐ శ్రేణులు సిద్ధం కావాలని, ఉమ్మడి జిల్లాలో కమ్యూనిస్టు మండలంగా చిగురుమామిడి కి పేరు ఉండేదని దానిని తిరిగి పూర్వ వైభవం తీసుకురావడం కోసం పార్టీ శ్రేణులు కృషి చేయాలని. ఎక్కువ సంఖ్యలో సర్పంచులు, ఎంపీటీసీ స్థానాలు ,జెడ్పిటిసి గెలిచి తిరిగి మండలాన్ని కైవసం చేసుకోవడం కోసం కృషి చేయాలని వెంకటరెడ్డి సీపీఐ శ్రేణులకు పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు పొనగంటి కేదారి, జిల్లా కార్యవర్గ సభ్యులు అందె స్వామి,గూడెం లక్ష్మి,బత్తుల బాబు,మండల కార్యదర్శి నాగేల్లి లక్ష్మారెడ్డి,జిల్లా కౌన్సిల్ సభ్యులు అందె చిన్న స్వామి,ముద్రకోల రాజయ్య ఎలగందుల రాజయ్య,బూడిద సదాశివ, దోనికేన అనిల్,మాజీ మండల కార్యదర్శి తేరాల సత్యనారాయణ,సీనియర్ నాయకులు గడ్డం రాంరెడ్డి,మాజీ సర్పంచ్ లు గోలీ బాపురెడ్డి ,కోమటిరెడ్డి జయపాల్ రెడ్డి,వివిధ గ్రామాల శాఖ కార్యదర్శులు ఉస్మాన్ పాషా, జంపయ్య,కొమురయ్య,రవి సంపత్,శ్రీనివాస్,రామస్వామి తదితరులు పాల్గొన్నారు

# బెల్ట్ షాపులపై చర్యలు శూన్యం

చొప్పదండి ,జనవరి 8 (ప్రజా జ్యోతి): బెల్ట్ షాపులపై చర్యలు తీసుకోకుండా ఒక విధంగా వారిని ప్రోత్సహిస్తూ సారాయి అమ్మే వారిపై దాడులు నిర్వహించడాన్ని పలువురు విమర్శిస్తున్నారు. చొప్పదండి మండలంలో ఎక్సైజ్ అధికారులు నామ్ కే వాస్తేగా దాడులు చేస్తూ సారాయి అమ్మే పేదవారిని మాత్రమే టార్గెట్ చేస్తున్నారని, బెల్ట్ షాపులను మాత్రం అరికట్టడం లేదని అంటున్నారు. మండలంలోని అనేక గ్రామాల్లో దాదాపు ప్రతి కిరాణా దుకాణం ఒక బెల్ట్ షాప్ గా మారడంతో పాఠశాల చదువు కూడా పూర్తవని బాలురు మద్యం మహమ్మారి బారిన పడుతున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. మద్యం అలవాటుకు బానిసలై ప్రజలు ధన, ప్రాణాలు పోగొట్టుకుంటుంటే ఎక్సైజ్ అధికారులు మాత్రం తమ టార్గెట్లు పూర్తయ్యాయని సంతోషించడం విడ్డూరంగా ఉందని అన్నారు. గ్రామాల్లో సారా అమ్మే పేదవారిపట్ల ఒకరకంగా బెల్ట్ షాపుల్లో బ్రాందీ అమ్మేవారి పట్ల మరొక రకంగా ఆబ్కారీ అధికారులు ప్రవర్తిస్తున్నారని బిజెపి నాయకుడు సింగిరెడ్డి కృష్ణారెడ్డి విమర్శించారు. వైన్స్ సిండికేట్ యజమానులు అందించే మామూళ్ల మత్తులో ఆబ్కారీ శాఖ అధికారులు మునిగితేలుతున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా మండలంలోని గ్రామాల్లో నాటు సారా, గంజాయి, బెల్ట్ షాపులను అరికట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

## బ్యాంకు లావాదేవీలపై అవగాహన కార్యక్రమం



**చొప్పదండి, జనవరి 8 (ప్రజా జ్యోతి):**

ఆర్నకొండ ఉన్నత పాఠశాలలో బుధవారం తెలంగాణ గ్రామీణ బ్యాంక్, ఆర్నకొండ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాల్లో బ్యాంక్ సేవలు, లావాదేవీలు, ఆన్లైన్ మోసాలు, సబ్సిడీలు , లోన్లు పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. గ్రామీణ బ్యాంక్ మేనేజర్ కె.బెనర్జీ కృష్ణ బ్యాంకులలో ఖాతా తెరవడం ఎలా, చెక్ బుక్ లు, డీడీలు, లావాదేవీల గురించి విద్యార్థులకు వివరించారు. అంతేకాకుండా ప్రతి విద్యార్థికి బ్యాంక్ అకౌంట్ఓపెన్ చేయాలని సూచిస్తూ విద్యార్థులచే అకౌంట్ ఓపెన్ చేయించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ దీక్షిత్ మాట్లాడుతూ బ్యాంక్ మేనేజర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఉపాధ్యాయులకే లక్ష్మణ్, రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

# పైరవీలకు తావు లేకుండా నియమాక ప్రక్రియను చేపట్టాలి

## కరీంనగర్ ఎంపీ పరిధిలో బీజేపీ మండలాధ్యక్షుల నియమాకానికి త్రిసభ్య కమిటీ

**కరీంనగర్ బ్యూరో, జనవరి 8, (ప్రజాజ్యోతి)**

భారతీయ జనతా పార్టీ సంస్థాగత ఎన్నికల నేపథ్యంలో పార్టీ మండలాధ్యక్షుల నియామకం విషయంలో పెద్ద ఎత్తున పోటీ నెలకొంది. ముఖ్యంగా కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో ఒక్కో మండలానికి పదుల సంఖ్యలో మండలాధ్యక్ష పదవిని ఆశిస్తున్నారు. పలువురు నేతలు తమకే ఇవ్వాలంటూ కార్యకర్తలతో కలిసి వచ్చి పార్టీ పెద్దలపై ఒత్తిడి తెస్తున్నారు. పార్టీ నాయకత్వానికి ఈ వ్యవహారం పెద్ద తలనొప్పిగా మారింది. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ముగ్గురు సీనియర్ నేతలతో త్రిసభ్య కమిటీని నియమించారు. పైరవీలకు తావు లేకుండా పారదర్శకంగా మండలాధ్యక్షుల నియమాక ప్రక్రియను చేపట్టాలని త్రిసభ్య కమిటీకి సూచించారు. ఈ కమిటీలో బీజేపీ కరీంనగర్ జిల్లా మాజీ అధ్యక్షులు బాస సత్యనారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమాల ఆంజనేయులు, సీనియర్ నేత కన్నబోయిన ఓదెలు సభ్యులుగా ఉన్నారు. వీరంతా కరీంనగర్, సిరిసిల్ల జిల్లాలతోపాటు కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని మొత్తం పర్యటించి మండలాధ్యక్షుల పేర్లను ఖరారు చేయనున్నారు. బీజేపీ నియామవళి ప్రకారం కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో 50 మండలాలున్నాయి. ప్రతి మండలానికి పార్టీ అధ్యక్షుడిని నియమించాల్సి ఉంది. ఒకటి, రెండ్రోజుల్లో మండలాధ్యక్షుల నియామక ప్రక్రియను పూర్తి చేయాలని రాష్ట్ర నాయకత్వం ఆదేశించిన నేపథ్యంలో ఇప్పటికే రంగంలోకి దిగిన త్రిసభ్య కమిటీ...యుద్ధ ప్రాతిపదికన మండలాధ్యక్షుల పేర్లను ఖరారు చేసే పనిలో నిమగ్నమైంది. 11

# జానపద కళలను ప్రోత్సహించాలి

## జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్ బ్యూరో, జనవరి 8, (ప్రజాజ్యోతి)**

జానపద కళలను ప్రోత్సహించాలని, అందుకు భవిష్యత్తు తరాలు ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో కరీంనగర్ ఫోక్ ఆర్ట్స్ అకాడమీ 41వ వార్షికోత్సవ వేడుకలు కళాభారతిలో బుధవారం జరిగాయి.ఈ కార్యక్రమానికి హాజరైన కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ యేండ్ల తరబడి కళాకారులుగా ఉన్నవారు తమకున్న అపార అనుభవంతో భవిష్యత్తు తరాలకు కళను నేర్పించాలని అన్నారు.కళా రంగంలో భవిష్యత్తు తరాలను తయారు చేయాలన్నారు. ఇందుకు యువత ముందుకు రావాలని సూచించారు.ప్రజలు కళలను ఆదరించాలని, జానపదాన్ని కాపాడాలని ఆకాంక్షించారు. విద్యార్థులు జానపద కళలను వీక్షించేలా చూడాలని సూచించారు.మేయర్ సునీల్ రావు మాట్లాడుతూ జానపదం జీవించి ఉండాలంటే కొత్త తరం రావాలని ఆకాంక్షించారు. మిద్దె రాములు వంటి కళాకారులను తయారు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలో ప్రాముఖ్యం ఉన్న కళలను ప్రోత్సహించాలన్నారు. కళాకారులు కళాభిమానంతో తమ సర్వస్వాన్ని ధారపోస్తారని తెలిపారు. సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలను చైతన్యపరిచేది కళాకారులేనని అన్నారు. కళాకారులకు పింఛన్లు ఇందిరమ్మ ఇళ్లలో ప్రాముఖ్యత ఇస్తున్నామని తెలిపారు.అనంతరం జానపద వృత్తిలో రాణించిన వారికి కళాజ్యోతి జీవిత సాఫల్య పురస్కారం, యువ పురస్కారాలు, బాల పురస్కారాలు ప్రదానం చేశారు.పలు ప్రాంతాల నుండి హాజరైన కళాకారులు తమ ప్రదర్శనలతో ఆహూతులను ఆకట్టుకున్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ నాటక సమాఖ్య అధ్యక్షులు సదానందం, తెలంగాణ జానపద వృత్తి కళాకారుల సమాఖ్య అధ్యక్షులు కృపాదానం, తాడూరి కరుణాకర్, వంగ సురేందర్ పాల్గొన్నారు.

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

## అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిండెంట్ నాగేశ్వర్ రావు

కరీంనగర్ క్రైం,జనవరి 08,ప్రజాజ్యోతి,

నేటి యువత,విద్యార్థులు మత్తు పదార్థాలకు అలవాటుపడి తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కరీంనగర్ అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిండెంట్ నాగేశ్వర్ రావు కోరారు, బుధవారం కరీంనగర్ రూరల్ మండలం దుర్శేడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మత్తు పదార్థాల నియంత్రణపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కరీంనగర్ అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిండెంట్ నాగేశ్వర్ రావు హాజరయ్యారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంజాయి, మత్తు పదార్థాల అక్రమ రవాణా,విక్రయ నియంత్రణకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు,గంజాయి అక్రమ రవాణా చేయడంతోపాటు మత్తు పదార్థాలు వినియోగాన్ని ప్రోత్సహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు,మత్తు పదార్థాలు, గంజాయి శరీరానికి హాని చేయడంతోపాటు జీవితాలను అంధకారంలోకి నెట్టి వేస్తాయని అన్నారు.ఈ క్షణం చేసే తప్పుతో జీవితాంతం పోలీస్‌స్టేషన్,కోర్టుల చుట్టూ తిరగాల్సి వస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ రూరల్ సీ ఐ అశోక్ కుమార్,ఎస్సై విజయభాస్కర్,ఐసిపిఎస్ పర్వీన్,1098 కోఆర్డినేటర్ సంపత్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాద్యాయులు,ఎక్సైజ్ సిబ్బంది కుమార్ కమాలుద్దీన్,అశోక్,శ్రీలత పాల్గొన్నారు,



# పట్టుదలతో విద్యార్థులు లక్ష్యాన్ని సాధించాలి

## శ్రీ సరస్వతి శిశు మందిర్ కు 1,00,116 విరాళం అందించిన పూర్వ విద్యార్థి



**కరీంనగర్ టౌన్,జనవరి 08, ప్రజాజ్యోతి,**

శ్రీ సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాల 1981 బ్యాచ్ పూర్వ విద్యార్థుల అత్మీయ సమ్మేళనంలో బాగంగా దేవళ్ళ శ్రీధర్ కెనడా నుండి వచ్చి తను చదువుకున్న పాఠశాలను చూసి తన వంతు సహాయంగా పాఠశాల అభివృద్ధి కొరకు రూపాయలు 1,00,116 విరాళంగా అందించాడు. ఈ కార్యక్రమంలో కోల అన్నా రెడ్డి , గౌరిశెట్టి రమేష్, బొల్లం మధు, చాడ శ్రీనివాస్ , కొండపల్లి శ్రవణ్ కుమార్ , బద్దం రమేష్, కామారపు చెన్నప్ప, జనగామ జగత్పాల రావు, సాగి వెంకటరమణ రావు , గామినేని రామలింగం, వైద్య దయా సాగర్ , గట్టు రవీందర్ , ప్రకాష్ రావు , పుర్మ కృష్ణారెడ్డి , రంగు మహేందర్, ప్రేమ్ కుమార్ ముందడ, కమల్ కిషోర్ కర్వా , కాచం రమేష్, కె. భగవాన్ రెడ్డి , సిహెచ్. నగేష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాల అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు బల్మూరి కరుణాకర్ రావు, కార్యదర్శి ఇంజనీర్ కోల అన్నారెడ్డి, ఎలగందుల సత్యనారాయణ , పాఠశాల ప్రధానాచార్యులు సముద్రాల రాజమౌళి అభినందించారు.

## యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నూతన అధ్యక్షులకు సన్మానం



**జమ్మికుంట, జనవరి8,ప్రజాజ్యోతి :**

కాంగ్రెస్ పార్టీ నుండి ఇటీవల జమ్మికుంట పట్టణ, మండల నూతన అధ్యక్షులుగా నియమితులైన సుంకరి రమేష్, వీరమనేని పరుశురాం లను యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ సూచనలు, సలహాలతో జమ్మికుంట మండలంలో పార్టీ పూర్వ వైభవం తీసుకురావాలని, నూతన ఒరవడి సృష్టించాలని, గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి విశేష కృషిచేయాలని అధ్యక్షులను కోరుతూ శుభాకాంక్షలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు అన్నం ప్రవీణ్, ప్రధాన కార్యదర్శి బిజిగిరి శ్రీకాంత్, కార్యదర్శులు అజయ్, రవి, అరుణ్, ఇల్లందకుంట యూత్ వైస్ ప్రెసిడెంట్ రాజు, కారింగుల రాజేందర్, ప్రశాంత్, సూర్య, జావిద్, బాను, అంజి, దీపక్ పాల్గొన్నారు

## శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం లో లక్ష్మీ గణపతి హెూమం

**జమ్మికుంట, జనవరి8 ,ప్రజాజ్యోతి :**

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం లో లక్ష్మీ గణపతి హెూమం నిర్వహించారు. ఆలయ చైర్మన్ శ్రీ సిరిమల్ల జయేందర్ గురుస్వామి మాట్లాడుతూ సంవత్సరానికి 108 లక్ష్మీ గణపతి హెూమాలు నిర్వహించడం ఈ దేవాలయం యొక్క ప్రత్యేకత అని అందులో భాగంగా బుధవారం హెూమం, స్వామివారికి విశేష అలంకరణ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జగదీశ్వర్ గురుస్వామి,వీరరాజు గురుస్వామి, ఒగ్గు రమేష్,ఎదులాపురం అశోక్,మురళి,బ్రహ్మాజీ, రవితేజ, తిరుపతి రెడ్డి,రాజు, యుగేందర్ రెడ్డి పాల్గొన్నారు



## సుల్తానాబాద్ ప్రభుత్వ కళాశాలలో చదువుకున్న విద్యార్థులు గొప్ప స్థాయిలో ఉన్నారు ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు



**సుల్తానాబాద్ జనవరి 8 (ప్రజా జ్యోతి)**

సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు 45 రోజులపాటు ఉచిత మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు తన సొంత ఖర్చులతో నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని కాలేజీలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులతో కలిసి బుధవారం ఆయన ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ..గ్రామీణ ప్రాంత విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించేందుకు తన వంతు సహకారం కృషి ఉంటుందని అన్నారు. వార్షిక పరీక్షలు దగ్గర పడుతున్న సందర్భంగా గ్రామీణ ప్రాంతం నుంచి ఉదయం పూట కాలేజీకి వచ్చే విద్యార్థులకు మధ్యాహ్న భోజన సదుపాయం కష్టంగా మారిందని అధికారులు తన దృష్టికి తీసుకువచ్చారని, ఇందుకు తాను ఇట్టి కార్యక్రమాన్ని చేపట్టానని వివరించారు. ఈ కాలేజీ పూర్వ విద్యార్థిగా తాను ఈ స్థాయికి ఎదగడం ఎంతో సంతోషంగా ఉందని, ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం తన బాధ్యతగా భావిస్తున్నట్టు విజయరమణ రావు తెలిపారు. ప్రభుత్వమే ఇంటర్మీడియట్ జూనియర్ కళాశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రవేశపెట్టాలని సీఎం రేవంత్ రెడ్డి గారి దృష్టికి తీసుకు వెళ్లేందుకు ప్రయత్నిస్తానని ఆయన హామీ ఇచ్చారు. సుల్తానాబాద్ కాలేజ్ అభివృద్ధిలో భాగంగా హై స్కూల్ విభాగం కు నూతన భవనాన్ని నిర్మించనున్నట్టు చెప్పారు. ఎంసెట్, నీట్ పరీక్షలకు సన్నద్ధం అయ్యే స్టూడెంట్స్ కు అవసరమైన పుస్తకాలను అందిస్తానని చెప్పారు. కాలేజీ విద్యార్థులు చదువులతో పాటు క్రీడలు ఇతర అన్ని రంగాల్లో రాణించడం గర్వంగా ఉందన్నారు. పట్టుదలతో లక్ష్యాన్ని సాధించేందుకు స్టూడెంట్స్ కష్టపడి చదవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి కల్పన, మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు, ఏఎంసి చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ బిరుదు సమత కృష్ణ, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు ముస్త్యాల రవీందర్, ప్రిన్సిపాల్, లెక్చరర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆర్యవైశ్య సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు

## శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయానికి పూల మొక్కల బహుకరణ



**చిగురుమామిడి జనవరి 08(ప్రజా జ్యోతి)**

వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని మండలంలోని ప్రసిద్ధిగాంచిన సుందరగిరిలో వెలసిన కోర మీసాల శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయానికి సుందరగిరి గ్రామానికి చెందిన న్యాయవాది మంథెన విద్యాశ్రీ శ్రీనివాస్ వివిధ రకాల నలభై పూల మొక్కలను స్వామివారికి బహుకరించారు. ఈ సందర్భంగా మంథెన విద్యాశ్రీ శ్రీనివాస్ మాట్లాడుతూ...పూల మొక్కలతో ఆలయ పరిసరాలను సుందరంగా మార్చడమే నా ఉద్దేశం. భక్తులకు ఆహ్లాదకరమైన వాతావరణం అందించేందుకు ఇదో చిన్న సహకారం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ చైర్మన్ గందె సంపత్ కుమార్, ఆలయ పూజారి శేషం నర్సింహ చార్యులు, మాజీ డైరెక్టర్ మంథెన మహేందర్, ఆలయ సిబ్బంది రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి న్యూ ఇయర్ క్యాలెండర్ ఆవిష్కరణ

**గోదావరిఖని , జనవరి 8(ప్రజాజ్యోతి)**

సింగరేణి ఆర్జీవన్ 2025 నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరించారు. బుధవారం ఆర్ జీవన్ జిఎం కార్యాలయంలో జరిగిన కార్యక్రమానికి జిఎం లలిత్ కుమార్ హాజరై ఈ క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జియం మాట్లాడుతూ ఈ క్యాలెండర్ ను ఆర్ జీవన్ లోని అన్ని గనులు,జిడికే ఓసి -5 వివిధ డిపార్ట్ మెంట్స్ కార్యలయాలలో పని చేస్తున్న అధికారులకు,ఉద్యోగులకు అందజేయనున్నట్లు తెలిపారు. సంస్థ సాదించిన అభివృద్ధి,పర్యావరణ పరిరక్షణ పచ్చదనం,ఉద్యోగుల సంక్షేమం,సింగరేణిలో ఉన్న అత్యాధునిక యంత్రాల ఫోటోలతో రూపొందించిన ఈ క్యాలెండర్ ద్వారా సంస్థ సాధిస్తున్న అభివృద్ధి ప్రతి ఒక్కరికి తెలిసేలా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో యస్.ఓ.టు జిఎం గోపాల్ సింగ్,ఎఐటియుసి బ్రాంచి సెక్రటరీ అరెల్లి పోషం,ఏరియా ఇంజనీరు దాసరి వెంకటేశ్వర్ రావు,పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి,ఎన్విరాన్ మెంట్ డిజియం ఆంజనేయ ప్రసాద్,ఎస్టేట్ డిజీ.ఎం కుమార స్వామీ,సివిల్ యస్.ఐ వరప్రసాద్,సీనియర్ పర్సనల్ అధికారులు శ్రావణ్ కుమార్,హనుమంత రావు,క్రాంతి కుమార్,ఎఐటియుసి ప్రతినిది రాజు పాల్గొన్నారు.



## గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు కరాటే శిక్షణ ఇచ్చి ఆత్మస్థైర్యాన్ని పెంచాలి...

### కరాటే కోచ్ అక్కేనపల్లి వినోద్ ను సన్మానించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్...



**కోనరావుపేట జనవరి 8 (ప్రజాజ్యోతి):**

రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం ఎగ్లాస్ పూర్ గ్రామానికి చెందిన అక్కనపల్లి వినోద్ కు బహుజన సాహిత్య అకాడమీ వారు బెస్ట్ కరాటే మాస్టర్ నేషనల్ అవార్డును ప్రదానం చేశారు. ఈ సందర్భంగా వినోద్ వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ను బుదవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వినోద్ ను శాలువాతో సన్మానించి అభినందించారు.గ్రామీణ ప్రాంతాలలో ఉన్న విద్యార్థిని, విద్యార్థులకు కరాటే శిక్షణ ఇచ్చి వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపాలని,ఆసక్తి కలిగి శిక్షణ తీసుకున్న విద్యార్థులను జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా వారిని తయారు చేయాలని ప్రభుత్వ విప్ అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం శిక్షణ ఇచ్చే కోచ్ లకు,క్రీడాకారులను ఎల్లవేళలా ప్రోత్సహిస్తుందని తెలిపారు. అక్కడ నిజామాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్ళపల్లి ప్రభాకర్,జిల్లా నాయకులు బొర్రా రవీందర్, ఉన్నారు.

## సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన



**కరీంనగర్ క్రైం,జనవరి 08,ప్రజాజ్యోతి,**

స్థానిక సవరన్ స్ట్రీట్ ప్రభుత్వ మహిళ జూనియర్ కళాశాలలో బుధవారం కరీంనగర్ సైబర్ క్రైమ్ ఎస్. హెచ్. ఓ.ఏసీపీ నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ నర్సింహారెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో రోజురోజుకీ సైబర్ నేరాలు పెరుగుతున్నందున వాటి కట్టడికి సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసగించుటకు అవలంబిస్తున్న మోసపూరిత పద్దతులపై ప్రజలు ఎప్పటికప్పుడు అవగాహన కలిగి ఉండాలన్నారు. సైబర్ నేరగాళ్లు ఎప్పటికపుడు ప్రజలను మోసం చేస్తూ ఖాతాల్లో వుండే డబ్బును చోరీ చేస్టున్నారన్నారు. బాధితుల్లో ఎక్కువగా అవగాహన లేక వ్యక్తిగత సమాచారం అందించి మోసపోయిన వారే ఉన్నారన్నారు.మీ పేరు పైన పార్సల్ వచ్చిందని, ఆ పార్సల్లో డ్రగ్స్ ఉన్నాయని,టి ఆర్ ఏ ఐ (ట్రాయ్) నుంచి ఫోన్ చేస్తున్నామనీ మీ సిమ్ కార్డ్ పైన టెర్రరిస్ట్ యాక్టివిటీస్,కేసులు నమోదైనవని మిమ్మల్ని అరెస్టు చేస్తున్నామనీ మీరు మాతో వీడియో కాల్ లో ఉండాలని పోలీస్ ఉన్నతాధికారుల లాగా యూనిఫాం ధరించి అక్కడే ఒక కోర్టు లాంటి సెటప్ చూపిస్తూ మిమ్మల్ని భయభ్రాంతులకు గురిచేసి డిజిటల్ అరెస్టు చేస్తున్నామని మోసం చేస్తున్నట్లు తెలిపారు. సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930 కంప్లైంట్ చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఎస్హెచ్ఓ డిఎస్పి నర్సింహారెడ్డి తో పాటు ప్రభుత్వ మహిళ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నిర్మల, ఇన్స్పెక్టర్ సునీల్,సబ్ ఇన్స్పెక్టర్ జోష్ణ, ఇతర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## ఎల్ ఓ సి మంజూరు..

**ప్రజా ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ..**

**ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికి అండగా "ఆది"**

**కోనరావుపేట జనవరి 8 (ప్రజాజ్యోతి)**

:రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గ పరిధిలోని కోనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామానికి చెందిన దాదే నిశాంత్ కు అనారోగ్య సమస్యల వలన అత్యవసర చికిత్స అవసరం ఉన్నదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కి కుటుంబ సభ్యులు తెలుపగా తక్షణమే స్పందించి నిమ్స్ ఆసుపత్రిలోని వైద్య సిబ్బందితో చర్చలు జరిపి ప్రత్యేకమైన చికిత్స అందించవలసిందిగా ఆదేశించారు. అంతేకాకుండా ప్రభుత్వం నుండి 1 లక్ష రూపాయలు ఆర్థిక సహాయంగా వెంటనే వైద్య ఖర్చులకు డబ్బులను ఎల్. ఓ.సి మంజూరు చేపించారు. ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికి అండగా ఉండి సహాయం చేస్తున్నారని, ప్రజల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ అందుబాటులో ఉండి సేవ చేసే నాయకుడు ఆది శ్రీనివాస్ అని ఆయన చేస్తున్న సేవలను మండల ప్రజలు కొనియాడుతున్నారు. కాగ ఎల్ఓసి మంజూరు చేపించడం పట్ల బాధిత కుటుంబ సభ్యుల హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## కాంగ్రెస్ బిఆర్ఎస్ అడుగుజాడల్లోనే నడుస్తుంది

**దాడులు,దౌర్జన్యాలు చేసిన బిఆర్ఎస్ ను బొంద పెట్టారు కాంగ్రెస్ కు అదే గతి పడుతుంది**

**బిజెపి స్టేట్ ఆఫీస్ పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాము**

**బిజెపి అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్...**



**కరీంనగర్ బ్యూరో,జనవరి 08, ప్రజాజ్యోతి,**

తెలంగాణ రాష్ట్రాన్ని 10 ఏళ్లు ఏలిన బిఆర్ఎస్ అడుగుజాడల్లోనే కాంగ్రెస్ నడుస్తుందని బిజెపి అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్ అన్నారు. బుధవారం కరీంనగర్ లో ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ దాడులు దౌర్జన్యాలతో రాష్ట్రాన్ని ఏలిన బి ఆర్ ఎస్ ను ప్రజలు బొంద పెట్టారని, దౌర్జన్యాలు దాడులకు పాల్పడుతున్న కాంగ్రెస్ కూడా అదే గతి పడుతుందన్నారు. బిజెపి రాష్ట్ర కార్యాలయం పై కాంగ్రెస్ గుండాలు రాళ్లు కోడిగుడ్లతో దాడి చేయడాన్ని బిజెపి కరీంనగర్ అసెంబ్లీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు పిసిసి మహేష్ గౌడ్, సీఎం రేవంత్ రెడ్డి జరిగిన దాడులపై సమాధానం చెప్పాలని , లేకపోతే వారి ప్రోత్బలంతోనే ఈ దాడులు జరిగాయని భావించాల్సి ఉంటుందన్నారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి దాడులు సరికావన్నారు.

## నేడు కరీంనగర్ జిల్లాకు మందకృష్ణ మాదిగ రాక

**గ్రామాల పట్టణాల నుండి మాదిగ సోదరులు అధిక సంఖ్యలో పాల్గొనండి**

**ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు గుండ థామస్ పిలుపు**

**సుల్తానాబాద్ జనవరి 8 (ప్రజా జ్యోతి)**

సుల్తానాబాద్ విశ్రాంతిభవన్లో ఎమ్మార్పీఎస్ నాయకుల ఆధ్వర్యంలో ముఖ్య సమావేశం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు గుండ థామస్ మాదిగ హాజరై మాట్లాడుతూ నేడు మధ్యాహ్నం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ కరీంనగర్ జిల్లాకు వస్తున్న సందర్భంగా వేల గొంతుకల లక్షల డప్పుల కళాకారులతో మహాకల ప్రదర్శన ప్రచార రథం అంబేద్కర్ చౌరస్తా నుండి ప్రారంభం కానున్న సందర్భంగా ఈ కార్యక్రమానికి గ్రామ గ్రామాల నుండి అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి మండల అధ్యక్షుడు కనకం శంకర్ ఎమ్మార్పీఎస్ రుద్రారం శ్రవణ్ ఎమ్మెస్ ఎఫ్ ఇంజపూరి వివేక్ ఉపాధ్యక్షులు వద్లూరి గంగారం ప్రవీణ్ త్యాదాసి చంద్రమౌళి ఎనగందుల నాంపల్లి మాణిక్ భాయ్ రాజయ్య దేవదాస్ శ్రీకాంత్ శ్రీను తో పాటు పలువురు పాల్గొన్నారు



## యశోదాలో మోకాలు మార్పిడికి అత్యాధునిక రోబోటిక్ సర్జరీ.

**కరీంనగర్ టౌన్, జనవరి 08, ప్రజాజ్యోతి,**

కరీంనగర్ లోని యశోద ఆసుపత్రి లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో యశోద ఆసుపత్రి సోమాజిగూడ లోని ప్రముఖ ఆర్థోపెడిక్ జాయింట్ రీప్లేస్మెంట్ డాక్టర్ సునీల్ దాచేపల్లి మాట్లాడుతూ మోకాల అరుగుదల అనేది ప్రస్తుతం మధ్య వయసు నుండి వృద్ధుల వరకు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య అని దీనికి మొదటి రెండు దశలలో ఇంజక్షన్ తీసు కోవచ్చు కానీ ఆఖరి రెండు దశలలో మాత్రం మోకాలు మార్పిడి తప్పనిసరి అని పేర్కొన్నారు . దీనికి అత్యంత ఆధునిక టెక్నాలజీ అయినా రోబోటిక్ సర్జరీ ద్వారా ఆపరేషన్ చేయడం జరుగుతుందని తెలిపారు. మాన్యువల్ గా చేసే మోకాలు మార్పిడి చికిత్సలో శస్త్ర చికిత్సకు ఎక్కువ సమయం పడుతుందనీ రోగి కోలుకోవడానికి ఎక్కువ సమయం పడుతుంది కావున రోబోటిక్ సర్జరీ ద్వారా అయితే ఖచ్చితమైన కొలతలతో ముందే నిర్ధారణ చేసుకుని ఆపరేషన్ చేయడం వల్ల సులభతరం అవుతుందని తెలిపారు. ప్రపంచంలోనే ఉత్తమ ఇంప్లాంట్ అయినా ఆక్సినియం అనే పరికరం ఉపయోగించడం జరుగుతుందని, ఉదయం ఆపరేషన్ చేస్తే సాయంత్రానికల్లా నడుస్తారు అని పేర్కొన్నారు. ప్రజల్లో అవగాహన కలిగించడానికి ఈ సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

కరీంనగర్ కు చెందిన పేషంట్ జగదీష్ చంద్ర , మాట్లాడుతూ మూడు సంవత్సరాలుగా మోకాలు నొప్పితో బాధపడుతున్నానని అపరేషన్




చేయించుకోవడానికి చాలా భయపడేవాడిని రోబోటిక్ సర్జరీ ద్వారా సులభతరం అయిందని తెలిపారు. పేషంటు రాజయ్య మాట్లాడుతూ మోకాలు అరుగుదలకు ఆయుర్వేదం హెూమియో అనేక ప్రయత్నాలు చేసి చివరికి రోబోటిక్ సర్జరీ ద్వారా ఆపరేషన్ చేసుకోవడం వల్ల ఇప్పుడు సాధారణంగా నడుస్తున్నానని డాక్టర్ల బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## మల్టీపర్పస్ పార్కు పనులు పరిశీలించిన సుడా చైర్మన్

**నాణ్యతలో లోపాలున్నాయి ఇప్పటికైనా సరిదిద్దాలి**

**హెరిటేజ్ భవనం మల్టీ పర్పస్ పాఠశాలను కాపాడాలి**

**కాంట్రాక్టర్, అధికారులకు పలు సూచనలు చేసిన సుడా చైర్మన్ కోమటిరెడ్డి**

**కరీంనగర్ బ్యూరో, జనవరి 08, (ప్రజాజ్యోతి)**

స్మార్ట్ సిటీ పనులలో భాగంగా కేంద్ర ప్రభుత్వ వాటా, రాష్ట్ర ప్రభుత్వ వాటా ధనం దాదాపు పదకొండు కోట్లతో పనులు చేపట్టిన మల్టీ పర్పస్ పార్కు పనులను సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కార్పొరేటర్లతో కలిసి పరిశీలించారు. నాణ్యతలో లోపాలున్నాయని ఇంకా అసంపూర్తిగా ఉన్న పనులను పూర్తి చేయాలని కాంట్రాక్టర్ కు అధికారులకు సూచించారు. ఎవరి ఒత్తిడి ఉన్నప్పటికీ నాణ్యత ప్రమాణాలు పాటించాల్సిన అవసరం ఉందని గతంలో చేసిన పొరపాట్లు చేస్తే చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వంలో నడువదని చూస్తూ ఊరుకోమని కాంట్రాక్టర్ ను అధికారులను హెచ్చరించారు. హంపి తియెటర్ వెనక వారసత్వ కట్టడం మల్టీ పర్పస్ పాఠశాల దెబ్బతిని ఉందని దాన్ని కొంత తీర్చి దిద్దాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. సుడా చైర్మన్ వెంట కార్పోరేటర్లు చాడగొండ బుచ్చిరెడ్డి,భూమాగౌడ్,సరిల్ల ప్రసాద్



నాయకులు ఎండి తాజ్,ఆర్ష మల్లేశం,కాశెట్టి శ్రీనివాస్,మెండి చంద్రశేఖర్,గుండాటి శ్రీనివాస్ రెడ్డి, పెద్దిగారి తిరుపతి,కుర్ర పోచయ్య,దన్న సింగ్,జక్కుల మల్లేశం,జీడి రమేష్, మీరాజ్,బషీర్,సుదర్శన్,ఎల్లారెడ్డి సత్యనారాయణ రెడ్డి,ఈఈ స్మార్ట్ సిటీ ఏఈ తదితరులు పాల్గొన్నారు.

## పరిశోధనలు పారిశ్రామిక, సామాజిక అభివృద్ధికి తోడ్పడాలి




**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

కరీంనగర్ బ్యూరో, జనవరి 08, (ప్రజాజ్యోతి)

కళాశాలలు పరిశోధనా కేంద్రాలుగా పరిణమించాలని, పరిశోధనా ఫలితాలను క్షేత్రస్థాయిలో అమలు జరిగేలా చూడాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. పరిశోధన ద్వారా కనుగొన్న అంశాలు వ్యాపార,వాణిజ్య సామాజిక అభివృద్ధికి తోడ్పడాలని కలెక్టర్ ఆకాంక్షించారు. జిల్లా కేంద్రంలోని ఎస్సారార్ ప్రభుత్వ డిగ్రీ అటనామస్ కళాశాల కామర్స్, బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ విభాగం, తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఆర్థిక సహకారంతో, ఆచార్య కల్వకుంట రామకృష్ణ అధ్యక్షతన నిర్వహిస్తున్న ఎమర్జింగ్ ట్రెండ్స్ అండ్ చాలెంజెస్ ఇన్ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ రెండు రోజుల జాతీయ సదస్సు ముగింపు సమావేశానికి ముఖ్య అతిథిగా కరీంనగర్ జిల్లా పాలనాధికారి పమేలా సత్పతి హాజరయ్యారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ యూపీఐ చెల్లింపుల్లో భారత దేశం అగ్రగామిగా ఉందని, యూపీఐ ఆలోచన ఒక చిన్న పరిశోధనా పత్రం ద్వారా పుట్టినదే అని అన్నారు. స్టాక్ మార్కెట్, సోషల్ మీడియా, బ్యాంకింగ్, బీమా రంగంపై సెమినార్ సెమినార్ నిర్వహించడం, పెద్ద సంఖ్యలో సెమినార్ కు హాజరు కావడం గొప్ప విషయమని అన్నారు. ఇది



ఎస్ఆర్ఆర్ కళాశాల విశ్వసనీయతకు పరిశోధనలకు అద్దం పడుతుందని అన్నారు. మహిళా సంఘాల బలోపేతానికి బ్యాంకింగ్ వ్యవస్థ ముఖ్య కారణమని అన్నారు. బీమా రంగంపై చిన్న మధ్యతరగతి కుటుంబాలకు అవగాహన ఉండాలన్నారు. అన్ని విధాలుగా భద్రతకు బీమా అవసరమని అన్నారు. ప్రతి పనికి సాంకేతికత చాలా ముఖ్యమైనదని అన్నారు. వ్యాపార అభివృద్ధికి సోషల్ మీడియా ఉపకరిస్తుందన్నారు. డిజిటల్ లావాదేవీలు పెరిగినప్పటికీ అంతే స్థాయిలో సైబర్ మోసాలకు గురవుతున్నారని తెలిపారు.

కళాశాల ప్రిన్సిపాల్ కలువకుంట రామకృష్ణ మాట్లాడుతూ రెండు రోజుల సదస్సు యువ పరిశోధకులకు స్ఫూర్తి నిస్తుందని అన్నారు. కళాశాలల్లో మునుముందు అన్ని విషయాల్లో సెమినార్లు నిర్వహిస్తామని తెలిపారు. ఈ సదస్సు నిర్వహణ కార్యదర్శి డాక్టర్ ఎం.మల్లారెడ్డి మాట్లాడుతూ

రెండు రోజులు జరిగిన ఈ సదస్సులో దేశవ్యాప్తంగా సుమారు 146 మంది ఔత్సాహిక పరిశోధకులు రిజిస్ట్రేషన్ చేసుకుని పత్రసమర్పణ చేశారన్నారు. ఒమన్ నుంచి కూడా ఆన్లైన్ లో పత్ర సమర్పణ చేశారన్నారు. ఈ సందర్భంగా కాంపెల్లి అభిరామ్, డా. కంచు తిరుపతి, డా. ఆర్ కిరణ్ కుమార్, డా. ఆర్. వెల్ విజి లను ఉత్తమ పరిశోధనా పత్ర సమర్పకులుగా అవార్డులకు ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో శాతవాహన విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య జాస్తి రవి కుమార్, ఎల్ ఐ సి సీనియర్ మేనేజర్ %ూ% వి ప్రసాద్ రావు, కళాశాల వైస్ ప్రిన్సిపల్స్ పి. నితిన్, టి. రాజయ్య, సెమినార్ నిర్వహణ కార్యదర్శి డాక్టర్ మల్లారెడ్డి, డా. కే సురేందర్ రెడ్డి, అధ్యాపకులు టి. శ్రీనివాస్, స్టాఫ్ క్లబ్ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

# ఐ సి డి ఎస్, సిడిపిఓ ఆధ్వర్యంలో అన్నప్రాసనలు, శ్రీమంతాలు, అక్షరాభ్యాసం

**ప్రజా జ్యోతి: జగిత్యాల జనవరి, 8**

రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలోని నాలుగవ అంగన్వాడీ కేంద్రంలో బుధవారం రోజున ఐసిడిఎస్ సిడిపిఓ మమతా ఆధ్వర్యంలో శ్రీమంతాలు, అక్షరాభ్యాసం, అన్నపాసాలు నిర్వహించారు.. ఈ సందర్భంగా సిడిపిఓ మమత మాట్లాడుతూ ఐదు నెలల నుండి 9 నెలల గర్భిణీలకు శ్రీమంతాలు, ఆరు నెలల నిండిన పిల్లలకి అన్నప్రాసన మరియు రెండు సంవత్సరాల ఆరు నెలల పిల్లలకి అక్షరాభ్యాసం చేస్తూ, పిల్లలకి చలికాలంలో సీజనల్గా వచ్చి వ్యాధుల గురించి మరియు పిల్లలను వెచ్చదనంగా ఉంచాలని ప్రతిరోజు వేడివేడిగా ఆహారం వండుకొని తినాలని చల్లటి పదార్థాలను తీసుకోవద్దని మరియు మన ఇంటి చుట్టుప్రక్కల శుభ్రంగా ఉండాలని పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఇంట్లో నుండి బయటకు వెళ్లి వచ్చిన వెంటనే సబ్బుతో చేతులు కడుకోవాలని సీజన్లో దొరికే ఆహార పదార్థాలు ఎక్కువ మోతాదులో తీసుకోవాలని ఆకుపచ్చ రంగులో ఉన్న కాయగూరలు ఆకుకూరలు ఎక్కువగా తీసుకోవాలని మరియు వీలైనంత వరకు మాంసకృత్తులు తక్కువ మోతాదులో తీసుకోవాలని మరియు అయోడిన్ ఉప్పుని వాడాలని నువ్వులు బెల్లము కొబ్బరి పల్లీలు ప్రతి గర్భిణీ బాలింత మరియు కిషోర్ బాలికలు ఎక్కువ మోతాదులో తీసుకోవాలని మరియు ప్రతి నెల గర్భిణీ బాలింత సున్నా నుండి ఆరు సంవత్సరాల పిల్లలు ప్రతి నెల 1వ తేదీ నుండి 5వ తేదీ వరకు పిల్లల బరువులు పొడవులు చూయించుకొని పిల్లలు వయసుకు సరిపడ పొడవు బరువు ఉన్నారా లేదా తెలుసుకొని తక్కువ బరువులో ఉంటే పిల్లలకి హాస్పటల్ చెకప్ లు వాళ్ళకి తగిన జాగ్రత్తలు సూచనలు అందుకోవాలని అంగన్వాడీ లో



ఉండవలసిన పిల్లలు ప్రైవేట్ స్కూల్ కి పంపకుండా అంగన్వాడిలో అందే సేవలు అందుకోవాలని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి హెచ్ఓ ప్రేమల, హెల్త్ సూపర్వైజర్ ఉమారాణి, ఏఎన్ఎం లు భాగ్యలక్ష్మి , రజిత, స్కూల్ ప్రధాన ఉపాధ్యాయురాలు జ్యోతి రాణి, ఉపాధ్యాయులు గ్రామ పంచాయితీ సెక్రెటరీ టి. రాజేష్, ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మావతి, అంగన్వాడీ టీచర్లు, ఆశాలు, గర్భిణీలు బాలింతలు ప్రీస్కూల్ పిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు విస్తరణ పనులను త్వరగా ప్రారంభించాలి..

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**




**పెద్దపల్లి / సుల్తానాబాద్ జనవరి 8 (ప్రజా జ్యోతి)**

సుల్తానాబాద్ పట్టణంలో అంబేద్కర్ విగ్రహం నుంచి గట్టెపల్లి వెళ్లే రోడ్డు విస్తరణ పనులు త్వరగా ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులకు సూచించారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో సుల్తానాబాద్ పట్టణంలో రోడ్డు విస్తరణ పనుల పై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహం నుంచి గట్టెపల్లి వరకు రోడ్డు విస్తరణ పనుల కోసం ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఆసుపత్రి, ఆర్%డ%బీ శాఖకు సంబంధించిన షెటర్ల కు సంబంధించి వారికి సమాచారం అందించి వెంటనే తొలగించేందుకు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ తెలిపారు. జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ప్రత్యామ్నాయం చూపించిన తర్వాత కళాశాల షటర్లు సైతం తొలగించాలని అన్నారు. పట్టణంలో జంక్షన్ అభివృద్ధి చర్యలు చేపట్టాలని అన్నారు. అంబేద్కర్ విగ్రహం వద్ద కూలిపోయే స్థితిలో ఉన్న పాఠశాలను తొలగించాలని, సుల్తానాబాద్ పట్టణంలో నూతనంగా పాఠశాల, జూనియర్ కళాశాల నిర్మాణానికి అనువైన స్థలాన్ని ఎంపిక చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్ అండ్ బి ఈ ఈ భావ్ సింగ్ ,మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## హెడ్ కానిస్టేబుల్ కుటుంబానికి భద్రత చెక్కు అందజేత



**కరీంనగర్ క్రైం,జనవరి 08,ప్రజాజ్యోతి,**

అనారోగ్యంతో మరణించిన హెడ్ కానిస్టేబుల్ మహమ్మద్ హబీబుద్దీన్ కుటుంబ సభ్యులకు బుధవారం అడిషనల్ డీసీపీ ఎ.లక్ష్మినారాయణ 7.60 లక్షల రూపాయల భద్రత ఎక్స్గ్రేషియా చెక్కును అందించారు,ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ ఎ.లక్ష్మినారాయణ మాట్లాడుతూ హెడ్ కానిస్టేబుల్ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు, ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ కుటుంబ సభ్యులు,పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

## టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షులను కలిసిన జగిత్యాల నాయకులు

**జగిత్యాల బ్యూరో జనవరి 08 ప్రజా జ్యోతి:**

టీఎన్జీవో రాష్ట్ర నాయకత్వం పిలుపుమేరకు నూతన టీఎన్జీవో డైరీ 2025 ఆవిష్కరణ పిలుపుమేరకు సోమవారం హైదరాబాదులో పబ్లిక్ గార్డెన్ లో జరిగినటువంటి రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల నుండి వచ్చినటువంటి టీఎన్జీవోల సమావేశంలో జగిత్యాల జిల్లా నుండి తరలి వెళ్లిన జగిత్యాల జిల్లా టీఎన్జీవో అధ్యక్షులు నాగేందర్ రెడ్డి తెలంగాణ నాన్ గెజిటెడ్ వెటర్నరియన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు కందుకూరి పూర్ణ చందర్ లు టీఎన్జీవో కేంద్రం రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్ ను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముజీబ్ లను మర్యాదపూర్వకంగా కలిసి ఉద్యోగులు ఫీల్డ్ పై ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై చర్చించారు



## సామాన్య ప్రజల సొంత అవసరాలకు ఉచితంగా ఇసుక సంఫరా...

**పెద్దపెల్లి జిల్లా రిజిస్టర్ ట్రాక్టర్లలో మాత్రమే సరఫరా చేయాలి**

**జిల్లాలోని 6 ఇసుక రీచ్ ల నుంచి ఉచితంగా ఇసుక తీసుకోవచ్చు**

**ఉదయం 8 నుంచి సాయంత్రం 5 వరకు మాత్రమే ఇసుక తీసుకోవాలి**

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పెద్దపల్లి / సుల్తానాబాద్ జనవరి 8 (ప్రజా జ్యోతి)**

సామాన్య ప్రజలు తమ సొంత అవసరాలకు జిల్లాలోని 6 రీచ్ ల నుంచి ఉచితంగా ఇసుక తీసుకొని వెళ్లవచ్చని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా స్థాయి సాండ్ కమిటి సమావేశం నిర్వహించి నూతన ఇసుక పాలసీ ఆమోదించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సంక్రాంతి తరువాత జనవరి 16 నుంచి జిల్లాలో సామాన్య ప్రజలు తమ సొంత అవసరాలకు జిల్లాలోని 6 రీచ్ ల నుంచి ఉచితంగా ఇసుక తీసుకోవచ్చని అన్నారు. పెద్దపల్లి జిల్లా పరిధిలో వినియోగించుకునేందుకు జిల్లా ప్రజలు సుల్తానాబాద్ లోని నీరుకుల్ల, గట్టెపల్లి, ముత్తారం లోని ముత్తారం, అడవి శ్రీ రాంపూర్, మంథని లోని విలోచవరం, అంతర్గాం లోని గోలివాడ ఇసుక రీచ్ లలో ఎక్కడి నుంచైనా ట్రాక్టర్లలో ఇసుక తీసుకోవచ్చని అన్నారు. ఇసుక రీచ్ ల నుంచి ఉచితంగా తీసుకునే ఇసుక సొంత అవసరాలకు మాత్రమే వాడాలని, ఈ ఇసుకను మన జిల్లా పరిధిలో మాత్రమే వాడాలని, ఎక్కడా ఇసుక డంప్ లు సృష్టించడానికి వీలు లేదని, ఇసుక డంప్ చేసి ఇతర ప్రాంతాలకు తరలించాలని చూస్తే కఠిన చర్య లు తీసుకుంటామని అన్నారు.

ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు మాత్రమే ఇసుక తరలించాలని, సాయంత్రం 5 తరువాత ఇసుక తరలిస్తే సంబంధిత వాహనాలను సీజ్ చేసి మొదటి సారి 25 వేల జరిమానా, రెండవ సారి డ్రైవింగ్ లైసెన్సు రద్దు చేయడం జరుగుతుందని అన్నారు. ఇసుక తరలింపు కోసం వినియోగించే ట్రాక్టర్ ఓవర్ లోడ్ కావడానికి వీలు లేదని, డ్రైవర్ కు తప్పనిసరిగా లైసెన్సు ఉండాలని, డ్రంక్ అండ్ డ్రైవ్ చేయడానికి వీలు లేదని , వాహనానికి తప్పనిసరిగా రేడియం స్టిక్కర్లు అన్నివైపులా అంటించాలని కలెక్టర్ అన్నారు. జిల్లాలోని 6 ఇసుక రీచ్ లకు సంబంధిత తహసిల్దార్లు ప్రత్యేకంగా సిబ్బంది కేటాయించి, ప్రతి రోజు తరలించే



ఇసుక వాహన వివరాలను రిజిస్టర్లలో నమోదు చేయాలని అన్నారు. ప్రతి వారం ఇసుక తరలింపు వివరాలను కలెక్టర్ కు సంబంధిత తహసిల్దార్లు నివేదిక అందించాలని అన్నారు.

జిల్లాలోని ఇసుక రీచ్ ల నుంచి తీసుకునే ఇసుక ప్రజలకు జిల్లా యంత్రాంగం నిర్ణయించిన ధర మించకుండా విక్రయించాలని అన్నారు. ట్రాక్టర్ ఇసుక పెద్దపల్లి పట్టణ ప్రాంతంలో 1400, సుల్తానాబాద్ లో 1000, జూలపల్లిలో 1700, ఓదెల లో 1150, శ్రీరాంపూర్ లో 1100, పాలకుర్తి లో 2500, అంతర్గాం లో 1000, రామగుండంలో 2600, మంథని లో 1500, ధర్మారంలో 2300, కమాన్ పూర్ 2200, రామగిరి లో 2200 మాత్రమే విక్రయించాలని అన్నారు.

జిల్లాలో ఎక్కడైనా ట్రాక్టర్ ఇసుక నిర్ణీత ధర కంటే అధికాంగా విక్రయిస్తే 08728 223318, 08728 223310 ఫోన్ నెంబర్ల ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల లోపు ఫిర్యాదు నమోదు చేస్తే సంబంధిత ట్రాక్టర్ల సీజ్ చేయడం జరుగుతుందని, మొదటి సారి 25 వేలు, రెండవ సారి 50 వేల జరిమానా విధించడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో ఎంపిక చేసిన 6 ఇసుక రీచ్ ల నుంచి పెద్దపెల్లి జిల్లా రిజిస్టర్ ట్రాక్టర్లు మాత్రమే ఇసుక తీసుకొని వెళ్లాలని, లారీలు, టిప్పర్లు వంటి పెద్ద వాహనాలు, ఇతర జిల్లాల ట్రాక్టర్లు వినియోగించేందుకు వీలు లేదని అన్నారు.

## రైతు పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం..

**ప్రభుత్వ విప్ ఆదేశాలతో మల్కాపేట రిజర్వాయర్ లో నీటిని నింపుతున్న అధికారులు...**

**హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు, కాంగ్రెస్ నేతలు...**

**కోనరావుపేట జనవరి 8 (ప్రజాజ్యోతి)**

:రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలంలోని మల్కపేట గ్రామంలో 3 టీఎంసీల సామర్థ్యంతో రిజర్వాయర్ ను నిర్మించారు. రిజర్వాయర్ లో నీరు తక్కువగా ఉండడంతో ఆయకట్టు రైతులు దానిలో నీరును నింపాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ను కోరగా తక్షణమే స్పందించిన ఆయన ప్రాజెక్టులో రెండు టీఎంసీల నీరు నిల్వ ఉండేలా చూడాలని నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. దీంతో అధికారులు మిడ్ మనేరు నుండి ఎత్తిపోతల ద్వారా నీటిని నింపుతున్నారు. బుధవారం ప్రాజెక్టును సందర్శించిన రైతులు, కాంగ్రెస్ నాయకులు రైతుల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వమేనని వారు హర్షం వ్యక్తం చేశారు. ఇక్కడ నిజామాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అజీమ్ పాషా బాశెట్టి నాగరాజు అప్పల నాగభూషణం మాందాల లింబయ్య నాయకులు చేపూరి గంగాధర్ బోయిని దేవరాజు బొర్రా రవీందర్, మానుక సత్యం, పెంతాల శ్రీనివాస్, అవుదుత శ్రీధర్, బందేలా సదానందం, దర్రా రవి, తదితరులు ఉన్నారు.



## డైరీ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్



**జగిత్యాల బ్యూరో జనవరి 08 ప్రజాజ్యోతి:**
కలెక్టర్ సత్యప్రసాద్ కలెక్టరేట్ లో గల తన ఛాంబర్ లో డిప్యూటీ కలెక్టర్ల అసోసియేషన్ డైరీ ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అధికారుల పనితీరును మెరుగుపరిచేలా,సత్వర నిర్ణయాలు తీసుకునే విధంగా ఈ డైరీ దోహదపడుతుందని తెలిపారు.అధికారులు తమ క్షేత్రస్థాయి పర్యటనలు, ఆమోదించిన పథకాలు, ప్రజలతో సంప్రదింపులు, సమస్యల పరిష్కారాలు మొదలైన వివరాలను ఈ డైరీలో నమోదు చేసుకోవాలని సూచించారు. ఇది పౌరులకు మెరుగైన సేవలు అందించడంలో కీలకపాత్ర పోషిస్తుందని కలెక్టర్ తెలిపారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బిఎస్ లత. జగిత్యాల ఆర్డిఓ మధుసూదన్, కోరుట్ల ఆర్డిఓ జివాకర్, మెట్పల్లి ఆర్డిఓ శ్రీనివాస్, మైనార్టీ వెల్ఫేర్ డిస్టిక్ ఆఫీసర్ చిత్రు పాల్గొన్నారు.

## ఏబీవీపీ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు



**చొప్పదండి ,జనవరి 8 ( ప్రజాజ్యోతి):**
అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ చొప్పదండి శాఖ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 162వ జయంతి సందర్భంగా వ్యాసరచన పోటీలు నిర్వహించారు. 8,9,10 తరగతుల విద్యార్థులు విద్యార్థినిలతో స్వామి వివేకనంద జీవిత చరిత్రపై పోటీ పరీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా చొప్పదండి నగర కార్యదర్శి భీమనాతిని వరుణ్ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి తోడ్పాటునిస్తాయని అన్నారు. విద్యార్థులందరూ సమాజానికి ఉపయోగపడే గొప్ప వ్యక్తులుగా తయారు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి భీమనాథిని వరుణ్ ,జిల్లా ఎస్ ఎఫ్ డి కన్వీనర్ మునిగాంటి రాజు, టౌన్ ఎస్ ఎఫ్ డి ఇన్చార్జి మునిగంటీ వెంకటేష్ , టౌన్ వైస్ ప్రెసిడెంట్ పిట్టల శ్రీను, టౌన్ జాయింట్ సెక్రెటరీ జాప కుమార్ , తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ నాంపెల్లి బిజెపి పార్టీ ఆఫీస్ పై కాంగ్రెస్ కార్యకర్తల దాడిని ఖండిస్తున్నాం

**ప్రజా జ్యోతి జగిత్యాల అర్బన్8**
ప్రజా ప్రభుత్వం కాదు అరాచక ప్రభుత్వం, అప్రజాస్వామిక ప్రభుత్వం ప్రజల నడ్డివిరిచే ప్రభుత్వం అని మండిపడ్డారు. చీమలు పెట్టిన పుట్టలో విష సర్పం ల దూరింది సంజయ్ కుమార్. ఇప్పుడు నేను కాంగ్రెసులో చేయాలేనని అంటున్నాడు. మరి కాంగ్రెస్ లో చేరనప్పుడు కాంగ్రెస్ పార్టీ మీటింగ్ కి ఎలా వెళ్తారు. అని ప్రశ్నించడం జరిగింది. ఏదైనా ప్రజలను మోసం చేస్తున్న ఎమ్మెల్యే అని కొనియాడారు. రైతన్న చేతులకు సంకెళ్లు వేసిన ప్రభుత్వం ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కాదా అని ప్రశ్నించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జ్ %ణతీ%. బోగ శ్రావణి
ఈ కార్యక్రమంలో జగిత్యాల పట్టణ ప్రధాన కార్యదర్శులు ఆముదరాజు, పట్టణ మహిళా మోర్చా అధ్యక్షురాలు దూరిశెట్టి మమత, సిరికొండ రాజన్న, జిల్లా కార్యవర్గ సభ్యులు బద్దల గంగరాజం, పట్టణ ఉపాధ్యక్షుడు పవన్ సింగ్, సింగం పద్మ, పుష్ప రెడ్డి, మామిడాల కవిత రాజగోపాల్, పిందేరు శ్రవణ్, మరిపల్లి సాగర్ మరియు తదితరులు పాల్గొన్నారు.




# ఉపాధ్యాయులు విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

### మధ్యాహ్న భోజనం పటిష్టంగా నిర్వహించాలి
### పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచాలి
### జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

**జగిత్యాల బ్యూరో జనవరి 08 ప్రజా జ్యోతి:**
ఉపాధ్యాయులు విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధచూపి ఉన్నత మార్కులు సాధించేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పేర్కొన్నారుజిల్లా ప్రభుత్వ పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులు కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ ఎంఇఓ లతో సమీక్ష సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ బి,సత్య ప్రసాద్ బుధవారం రోజున కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో ఎంఈఓ ల సమావేశం నిర్వహించారు.అనంతరం ఆయా మండల వారీగా విద్యార్థుల ఉత్తీర్ణత శాతం వివరాలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ
ప్రతి ప్రభుత్వ జెడ్ పి హెచ్ హై స్కూల్ కేజీవీబీ కంప్లెక్ హై స్కూల్లో ఏ బి సి డి కేటగిరి వారిగా పిల్లలలో సి డి కేటగిరి పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించి వారికి రాయడం చదవడం రాని పిల్లలపై ప్రత్యేక తరగతులు తీసుకుంటూ. శ్రద్ధ వహించాలని తెలిపారు.
అలాగే మిడ్ డే మీల్స్ పరంగా ఎంఈఓ లు ప్రధాన ఉపాధ్యాయులు విద్యార్థుల చదువుతోపాటు ఫుడ్ పరంగా ఎప్పటికప్పుడు మీ స్కూల్స్ ను విజిట్ చేస్తూ భోజనాన్ని స్టోర్ రూమ్ గదిని తనిఖీ చేయాలని ఆదేశించారు.



టీచర్స్ సిలబస్ చెప్పే విధానంపై ఎంఈఓ లు తరగతి గదులకు వెళ్లి స్వయంగా ఉపాధ్యాయులు చెప్పే విధానాన్ని పరిశీలించాలని సూచించారు.
అలాగే జిల్లాలో ఫుడ్ పాయిజన్ వంటి ఘటనలు జరుగుకుండా పక్కాగా మిడ్ డే మిల్స్ మెనూని అమలు చేయాలని దేనికి పూర్తిస్థాయిలో ఎంఈఓ లు , ప్రధాన ఉపాధ్యాయులు, ఏప్పటికప్పుడు తనిఖీ నిర్వహించాలని ఆదేశించారు.
ఈ సారి జిల్లాలో పదవ తరగతిలో అన్ని ప్రభుత్వ స్కూల్ రెసిడెన్షియల్ కేజీవీబీ హాస్టల్లో 100% ఉత్తీర్ణత శాతం సాధించాలని ఉపాధ్యాయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో, జిల్లా విద్య అధికారి రాము, కాంప్లెక్స్ హెడ్మాస్టర్లు, ఎంఈఓ లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అర్ధవార్షిక కమీషనరేట్ స్థాయి నేర సమీక్ష సమావేశం

### పలు కీలక అంశాలపై సమీక్ష చేసిన కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఐపీఎస్.



**కరీంనగర్ క్రైమ్, జనవరి 08, ప్రజాజ్యోతి,**
కరీంనగర్ కమీషనరేట్ కేంద్రంలోని అస్త్ర కన్వెన్షన్ హాలునందు బుధవారంనాడు కమీషనరేటులోని అన్ని విభాగాల అధికారులు మరియు పోలీస్ స్టేషన్ ల ఎస్. హెచ్.ఓ. లతో కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఐపిఎస్ నేరసమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ అధికారులందరికీ పలు కీలక సూచనలు చేసారు.ముఖ్యంగా అధికారులంతా విసిబిల్ పోలీసింగ్ ప్రాముఖ్యత పెంచాలన్నారు. గ్రామాలు, వార్డుల సందర్శించి ప్రజలతో సమావేశమయ్యే సందర్భంలో స్థానికంగా వుండే అక్రమ కార్యకలాపాలపై ఆరాతీయాలన్నారు.పోలీస్ చర్యలు క్షేత్రస్థాయిలో ఫలితాలనిచ్చే విధంగా ఉండాలని సూచించారు. స్థానిక ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉండాలని, శాంతి భద్రతల సమస్య తలెత్తితే వెంటనే సమాచారం అందేలా చూసుకోవాలన్నారు. సంబంధిత ప్రాంతాల్లో శాంతి భద్రతల సమస్యలు ఉన్నట్లయితే వాటిని అరికట్టేందుకు చర్యలు చేపట్టాలన్నారు.కమీషనరేట్ వ్యాప్తంగా నైట్ పెట్రోలింగ్ విధులను మరింత పటిష్టంగా మెరుగు పరిచామన్నారు. నైట్ పెట్రోలింగ్ లో భాగంగా నైట్ డ్యూటీ ఆఫీసర్, నైట్ రౌండ్ ఆఫీసర్, నైట్ పెట్రోలింగ్ ఆఫీసర్, నైట్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులను నియమించి పెట్రోలింగ్ నిర్వహిస్తున్నామన్నారు.
డయల్ 100 ద్వారా వచ్చే ప్రతీ ఫిర్యాదులను వాస్తవంగా క్షేత్ర స్థాయిలో పరిశీలించి సమస్య పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఏదైనా శాంతిభద్రతల సమస్య తలెత్తిన వెంటనే స్పదించి తగు చర్యలు తీసుకోవాలన్నారు. పోలీసు స్టేషన్ పరిధిలోని ఫిర్యాదులు ఎక్కువగా అందే ప్రాంతాల పై దృష్టి పెంచాలన్నారు. రౌడీషీటర్లు, హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను గమనించాలన్నారు. ప్రతి నెల వారికి సంబందించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలన్నారు. సమాజంలో పదే పదే శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారితో పాటు , ప్రజలను మోసం చేసే వారి పై ఖచ్చితంగా షీట్లను తెరవాలన్నారు.ఇటీవల అక్రమ గంజాయి రవాణా మరియు వాడకం పెరిగిపోతున్నందున దానిని అరికట్టేందుకు ఇప్పటికే ప్రత్యేకంగా కమిషనరేట్ స్థాయిలో నార్కొటిక్ కంట్రోల్ సెల్ ఏర్పాటు చేశామని దాని సహాయంతో క్షేత్రస్థాయిలో దృష్టి కనబరచి ఎన్.డి.పి.ఎస్. యాక్ట్ ద్వారా కేసులు నమోదు చేయాలన్నారు. గంజాయి పట్టుపడిన సమయంలో వారిపై నమోదు చేసిన కేసు వీగిపోకుండా, నిందితుడికి శిక్ష పడేవిధంగా టి.జి.నాబ్. వారు జారీచేసిన నియమాలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. సైబర్ నేరాలు కూడా పెరిగిపోతున్నందున వాటి నియంత్రణ,అడ్డుకట్ట వేసేందుకు పోలీస్ స్టేషన్ల వారీగా సైబర్ వారియర్ లను నియమించామని, సంబంధిత పోలీస్ స్టేషన్లో సైబర్ నేరం జరిగిందని తెలిసిన వెంటనే వారు స్పందించి, బాధితులకు సహకరించి 1930 కి , ఎన్.సి.ఆర్.బి పోర్టల్ కి సమాచారం అందించి అకనాలెడ్జ్ ని పొందాలని, దాని ఆధారంగా పోగొట్టుకున్న సొత్తును తిరిగి తెప్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. నేరం జరిగిన మొదటి గంట సమయాన్ని గోల్డెన్ అవర్ అంటామని, ఆ సమయంలో వెంటనే అప్రమత్తమై ఫిర్యాదు చేయడం ద్వారా కోల్పోయిన సొత్తును పొందే అవకాశాలు ఎక్కువగా వుంటాయని తెలిపారు. కమిషనరేట్ స్థాయిలో సైబర్ నేరాలను అరికట్టేందుకు సైబర్ క్రైమ్ కంట్రోల్ సెల్ ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యాలయం ఎప్పటికప్పుడు కమిషనరేట్ స్థాయిలో జరిగే నేరాలు అడ్డుకట్టవేసేందుకు పనిచేస్తుందన్నారు.డివిజన్ ల వారిగా రోడ్డు ప్రమాదాల పై సమీక్ష చేసారు. ఒకే చోట పలు ప్రమాదాలు జరిగిన చోటును హాట్ స్పాట్ గా గుర్తించి, వాటికీ గల కారణాలను తెలుసుకుని అవసరమైతే ఇతర శాఖల సమన్వయం తో సమస్య పరిష్కార దిశగా చర్యలు చేపట్టాలన్నారు.కమీషనరేట్ వ్యాప్తంగా పోలీస్ స్టేషన్ ల వారీగా చాలా కాలంగా పెండింగ్ లో వున్న కేసుల వివరాలు , అందుకు గల కారణాలను తెలుసుకున్నారు. త్వరితగతిన కేసుల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. అలాగే పెండింగ్ వారెంట్లను ముఖ్యంగా భౌతిక నేరాలకు సంబంధించిన వాటిని పూర్తిగా అమలయ్యేలా చూడాలన్నారు.
అక్రమ ఇసుక రవాణా , పి డి ఎస్ బియ్యం , పేకాట స్థావరాలు గుర్తించుట,ఆడేవారిని పట్టుకోవడం మొదలగు వాటిపై ఉక్కు పాదం మోపాలన్నారు. పట్టుబడిన వారిపై సంబంధిత కేసులు నమోదు చేయటమే గాక, వీలైనంత తొందరగా ఛార్జ్ షీట్లు సైతం దాఖలు చేసి నిందితులకు శిక్ష పడేలా చూడాలన్నారు.
2025 సంవత్సర లక్ష్యాలు
2025 సంవత్సరంలో రెగ్యులర్ పోలీసింగ్ తో పాటు ముఖ్యంగా కొన్ని అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టనున్నాము. విసబుల్ పోలీసింగ్ కి మరింత ప్రాముఖ్యత పెంచనున్నాము. అక్రమ కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపుతాము. రౌడీ షీటర్లు, వీధి రౌడీలుగా చలామణి అయ్యే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటుచేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తామని తెలిపారు. ఆర్థిక నేరాలకు పాల్పడే వారిపై దృష్టి కేంద్రీకరిస్తామని తెలిపారు. సైబర్ నేరాలు, యాంటీ డ్రగ్ అవగాహనా మరియు నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోనున్నామని అన్నారు.ట్రాఫిక్ సమస్యల నివారణకు ప్రత్యేక చొరవ తీసుకుంటామని తెలిపారు. ప్రజలతో మంచి సత్సంబంధాలను కలిగివుండి, భాదితులకు వెంటనే ప్రతిస్పందించే ఖచ్చితమైన పోలీసు సేవలు కరీంనగర్ కమీషనరేట్ ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం కమిషనరేట్ వ్యాప్తంగా ప్రతి పోలీస్ స్టేషన్ నందు విధుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఏ.ఎస్.పి. శుభం ప్రకాష్ ఐపీఎస్, ప్రొబేషనరీ ఐపిఎస్ యాదవ్ వసుంధర ఫౌరెబి, అడిషనల్ డీసీపీ ఏ లక్ష్మి నారాయణ తో పాటుగా డిప్యూటీ డైరెక్టర్ ఫర్ ప్రాసిక్యూషన్ శరత్, కమిషనరేట్ పరిధిలోగల పలు కోర్టుల్లో పనిచేస్తున్న పబ్లిక్ ప్రాసిక్యూటర్లు , అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు , ఏసీపీ లు వెంకటస్వామి, శ్రీనివాస్, నరేందర్, శ్రీనివాస్ జి, విజయ్ కుమార్, వేణుగోపాల్ , కాశయ్య, మాధవి లతో పాటుగా సర్కిల్ ఇన్స్పెక్టర్లు, ఎస్సైలు ఇతర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

